నేటి దినపత్రిక
సూర్య
గురువారం
24 నవంబర్
2022
పేజీలు 12
గుంటూరు
పల్నాడు

# ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి



**పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఫోర్టిఫైడ్ రైస్**
**రేషన్ షాపులు, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సివిల్ సప్లయిస్ కమిషనర్, డీఎస్ఓ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో చేర్చేందుకు శక్తి వంచన లేకుండా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకున్న సంక్షేమ పథకాలను సద్విని చేసుకు న్నప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయి అని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యంతో పాటు ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ ఏ విధంగా **మిగతా 2వ పేజీలో**




# నేర పరిశోధనలో...
# పురోగతి పెరగాలి



- ఎస్పీ రవిశంకర్ రెడ్డి
- పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు
- రాత్రివేళ మహిళలను పోలీస్ స్టేషన్ కి పిలవరాదు
- రికవరీలకు ప్రత్యేక బృందాలు అవసరం
- ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు
- పల్నాడు జిల్లా నేర సమీక్ష సమావేశం

**పల్నాడు క్రైమ్, మేజర్ న్యూస్**

పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అక్టోబర్ నెలకు సంబంధించి జరిగిన నేర సమీక్ష సమావేశంలో ఆయన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపోక్సో కేసులవిచారణసమయంలో మహిళా పోలీస్ అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు.ఆ సమయంలో సదరు అధికారి యూనిఫార్మ్ లో ఉండకూడదని సూచించారు. ఏదైనా కేసుల్లోజువైనల్స్(మైనర్ల) విచారించాల్సి వస్తే వారిని పోలీస్ స్టేషన్ బయట మాత్రమే విచారించాలని స్పష్టంచేశారు. మహిళలను రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లకు పిలిపించరాదన్నారు.. ఒకవేళవారిని విచారించాల్సి వస్తే తప్పనిసరిగా విచారణ సమయంలో మహిళా ఎస్సై లేదా కానిస్టేబుల్ ఉండాలని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కేసుల విచారణ సమయంలో విచారణ అధికారి బాధితులతో నేరుగా మాట్లాడాలని చెప్పారు అవసరమైతేనే తప్ప విచారణ పేరుతో ఎవరిని పోలీస్ స్టేషన్లకి పిలిపించవద్దన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు .బి ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్పిసి కేసులు, పెండింగ్ లో ఉన్న మిగిలినకేసులు,ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌విజిబుల్ పోలీసింగ్ మొదలగు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, కేసుల్లో పురోగతి, నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తుల తీరు తెన్నులు మొదలైన అంశాలపై **మిగతా 2వ పేజీలో**



## రణక్షేత్రంలో ముగిసిన
# రాచగావు

**కారంపూడి, మేజర్ న్యూస్ :** పౌరుషల గడ్డ పల్నాటి సీమ నాటి రణక్షేత్రమే నేటి కార్యామపూడి అలనాడు పల్నాటి యుద్ధం దక్షిణకాశీగా పిలవబడే నాగులేరు వడ్డున కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు జరిగిందని చరిత్ర చెపుతుంది. దానికి అనుగుణంగా కార్తీక అమావాస్య నుండి రాచగవు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు పేర్లతో ఉత్సవాలు కారంపూడిలో ఐదు రోజులు జరుగుతాయి. మొదటిరోజు రాచగవు సందర్భంగా పిఠాధిపతి తరుణ్ చిన్నకేశవ్ దేవాలయ ప్రాంగణానికి చేరుకొని యుద్దానికి సిద్ధం అంటూ దేవాలయం పై జెండాను ఎగరవేస్తారు అనేక ప్రాంతాల ఆచరవంతులు కారంపూడి చేరుకొని దక్షిణ కాశీ నాగులేరు గంగదారు మాడుగులో **మిగతా 2వ పేజీలో**

## ప్రజా ప్రయోజనాలు
# నగరాభివృద్ధే ప్రామాణికం

**పశ్చిమ నియోజకవర్గ ప్రగతిపై సమీక్ష - ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలకు ప్రయోజనం చేకూర్చే యజ్ఞంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మంచి మనసుతో భాగస్వామ్యం కావాలని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కోరారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అందరికీ గుంటూరు నగర సమగ్రాభివృద్ధే ప్రామాణికం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రగతిపై సమీక్షా సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు, కార్పొరేషన్ **మిగతా 2వ పేజీలో**



# ప్రతి శనివారం హౌసింగ్ డే




- ఇళ్ల నిర్మాణాలను అవసరమైన చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

**గుంటూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ప్రతి శనివారం హౌసింగ్ డే పాటించి సంబంధిత శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు లేఅవుట్‌లలో ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకర్ హాలులో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ అజయ్ జైన్, నవరత్న పథకాల ప్రభుత్వ సలహాదారు శామ్యూల్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, హౌసింగ్ సిఎండి శివ ప్రసాద్‌తో కలసి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాలు, పీఎమ్ఏవై గ్రామీణ ఇళ్ళ నిర్మాణాల పురోగతి పై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, ఎంపీడీవోలు, హౌసింగ్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకంలో 69,312 ఇళ్ళు మంజూరు అయ్యాయని, 64,975 ఇళ్ళు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, 63,745 ఇళ్లు గ్రౌండింగ్ చేయటం జరిగిందన్నారు. వీటిలో బిలో బేస్మేంట్ లెవల్ లో 43,041 , బేస్‌మెంట్ లెవల్ లో 13,372 ,రూఫ్ లెవల్ లో 1,241 , శ్లాబ్ పూర్తి అయినవి 2,149, నిర్మాణాలు పూర్తి అయినవి 3,942 ఇళ్ళు ఉన్నాయన్నారు. ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం **మిగతా 2వ పేజీలో**

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు వాగ్దేవి డిగ్రీ కాలేజి విద్యార్థిని అమూల్య



నరసరావుపేట మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున జూనియర్ బాస్కెట్ బాల్ టీంకు నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కాలేజి విద్యార్థిణి ఓరంగుల అమూల్య ఎంపికైనదని కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. డిసెంబర్ 9న కేరళలోని క్యాలికట్లో జరిగే జాతీయ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలలో తమ విద్యార్థి ఎంపికైందని తెలిపారు. ప్రతిభతో రాష్ట్రానికి మంచి విజయాన్ని అందించాలని అన్నారు. తమ కళాశాలలో విద్యతోపాటు క్రీడల్లో మంచి ప్రోత్సాహాన్ని అందించటంతో పాటు శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు. కాట్ల రామకోటేశ్వరావు, కపలవాయి రాజేంద్ర ప్రసాద్, మద్దులకొటేశ్వరావు. పాశం కృష్ణారావు, ఇన్నేపల్లి కృష్ణ కిషోర్, ఫిజికల్ డైరెక్టర్ ముద్దాల సైదారావు అభినందనలు విద్యార్థిని అభినందించారు.

## ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



జరుగు తుందో తెలుసు కునేందు కు బుధవారం గుంటూరు జిల్లాలోని మంగళగిరి నగరంలో క్షేత్రస్థాయిలో పరిశీలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని నాలుగో నెంబర్ రేషన్ షాపు, 26 నెంబర్ రేషన్ షాపులతో పాటు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ఆయా షాపులలో తెల్ల కార్డుదారులకు బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. అదేవిధంగా 710 194 అంగన్వాడి కేంద్రంకు రేషన్ షాప్ లో నుండి వస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ తో పాటు ప్రభుత్వం అందజేస్తున్న గుడ్లు, ఇతర ప్రోటీన్స్ పదార్థాలతో పాటు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు , సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీ తీరును స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఫోర్టిఫైడ్ రైస్ వండిన తరువాత ఏ విధంగా అన్నం ఉంటుందో స్థానికుల చేత వండించి మరి పరిశీలించారు. గుంటూరు జిల్లాలో రేషన్ పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించిన కమిషనర్ అరుణ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు పర్యట నకు వచ్చిన జిల్లా సరఫరాల శాఖ అధికారి ఎస్ పద్మశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. కమిషనర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పేద ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసం ప్రత్యేకంగా పోర్టిఫైడ్ రైస్ ను తయారు చేయించి మరీ పేద ప్రజలకు తెల్ల కార్డులు ద్వారా అందజేస్తుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ తినడం వలన గర్భిణీ స్త్రీలతో పాటు పిల్లలకు వెన్నెముక , మెదడు అభివృద్ధి చెందుతుంద న్నారు. మంచి ఆరోగ్యాన్ని బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలు పొందడానికి అవకాశం కలుగుతుంద న్నారు. ఫోర్టిఫైడ్ రైస్ లో ప్లాస్టిక్ రైస్ ను కలిపి అమ్మకాలు చేస్తున్నారన్న అపోహను నమ్మవద్దని ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలను ఓర్చి ప్రజల మేలు కోసం వారి ఆరోగ్యాన్ని సంరక్షించడం కోసం ఫోర్టిఫైడ్ రైస్ అందజేస్తుందని ఆయన వెల్లడించారు. డీఎస్ఓఎస్ పద్మశ్రీ మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్ తయారీలో ప్రతి 100 కేజీల బియ్యంకు విటమిన్ బి-12 , పోలిక్ ఆసిడ్, ఐరన్ లో తో పాటు ఇతర విటమిన్ లను కేజీ మొత్తంలో కలపడం జరుగుతుందన్నారు. ఈ విధంగా కలిపి తయారుచేసిన ఫోర్టిఫైడ్ రైస్ ను మాత్రమే అంగన్వాడి కేంద్రాలకు పౌర సరఫరాల సంస్థ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. మంగళగిరి పర్యటనలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ్ కుమార్ తో పాటు డీఎస్ఓ ఎస్ పద్మశ్రీ, ఏఎస్ ఓ చల్ల లక్ష్మీనారాయణరెడ్డి, సివిల్ సప్లైస్ డిటి దుర్గారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రణక్షేత్రంలో ముగిసిన రాచగావు

(మొదటి పేజీ తరువాయి)

స్నానాలు చేసిన అలనాటి ఆయుధలను స్మరించుకుంటూ గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి చెన్నకేశవస్వామి, అంకళమ్మ దేవాలయాలలో పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో అలనాటి పల్నాటి చరిత్రను కళ్ళకు కట్టినట్లు బుర్రకథ రూపంలో చెప్పటం రాచగవు ప్రాముఖ్యత. ఏది ఏమైనా దాయదుల మధ్య జరిగిన పోరు ఈ పల్నాటి యుద్ధం నాటి చిహ్నాలకు అనుగుణంగా పిడుగు వంశం వారు ప్రతియేటా ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

# ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన అజయ్ జైన్

గుంటూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, నవరత్న పథకాల ప్రభుత్వ సలహాదారు శామ్యూల్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారయణ శర్మ తో కలసి బుధవారం సాయంత్రం నగర శివారులోని పొత్తూరు, ఏటుకూరు లే అవుట్లను పరిశీలించారు. మొదటగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పొత్తూరు లే అవుట్ లో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తి కాబడిన 16 ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గుంటూరు కార్పొరేషన్ కు విలీన గ్రామమైన పొత్తూరు లే అవుట్ నందు 625 గృహాలు మంజూరు అయ్యాయని, అందులో ఇప్పటి వరకు 16 ఇళ్ళు పూర్తి కాబడి లబ్దిదారులు గృహప్రవేశాలు కూడా చేయడం జరిగిందని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఎస్.సాయినాథ్ కుమార్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. బేస్మెంట్ స్థాయిలో 240 ఇళ్ళు, రూఫ్ లెవల్ స్థాయిలో 25 ఇళ్ళు, ఆర్ సి స్థాయిలో 40 ఇళ్ళు వున్నాయని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరించారు. పూర్తి కాబడిన ఇళ్ళను రాష్ట్ర ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి పరిశీలించి నిర్మాణాలు సూచనల మేరకే చక్కగా నిర్మించడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. గృహ ప్రవేశాలు చేయబడిన ఇళ్ళకు ముందు భాగంలో నవరత్నాలు, పీయంఏవై లోగో లను తప్పక ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గృహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. అనంతరం ఏటుకూరు లే అవుట్ ను పరిశీలించి గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏటుకూరు లే అవుట్ లో 6324 ఇళ్ళకు గాను 2036 ఇళ్ళ నిర్మాణాలకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడి నిర్మాణ పనులు వివిధ దశలలో వున్నాయని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి తెలిపారు. లే అవుట్ లో నిర్మాణం చేపడుతున్న లబ్దిదారు శ్రీమతి "నాజిని"ని ఇంత వరకు చేపట్టిన నిర్మాణానికి బిల్లు మొత్తాలు అందాయా అని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అడిగారు. లబ్దిదారు శ్రీమతి నాజిని గుంటూరు పట్టణంలో నాలుగు వేల రూపాయల నెల సరి బాడుగతో ఒక చిన్న ఇంటిలో ఉంటున్నామని, మా వంటి పేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఇంటి జాగాను ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షలు అందిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం లే అవుట్ లో నిర్మిస్తున్న ఇంటికి పై కప్పు వరకు పనులు పూర్తి అయి రూ. 1.50 లక్షలు అందాయని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇంటికి విద్యుచ్ఛక్తి, నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులకు రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. చేపట్టవలసిన ఇంటి నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి, నగరపాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ భాస్కర రావు, హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర రావు, హౌసింగ్, నగరపాలక సంస్థ పంచాయితీ రాజ్ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాలు, నగరాభివృద్ధే ప్రామాణికం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి-సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాటే మా బాట అని స్పష్టం చేశారు. గుంటూరు నగరానికి చెందిన నేతలు, ప్రజాప్రతినిధులుగా తామంతా ఒక్క తాటిపై నిలబడి గుంటూరు అభి వృద్ధికి కట్టుబడ తామని చెప్పారు. అందరికీ అభివృద్ధే అంతిమ లక్ష్యం కావాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో ప్రగతి పనులు భేషుగ్గా జరుగుతున్నట్లు మేయర్ కావటి మనోహర్ నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం 170 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ, ప్రతి కార్పొరేటర్ తన డివిజన్లో ఉన్న స్థానిక సమస్యలపై ముందు లోతైన అధ్యయనం చేయాలని కోరారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్ళి దాని పరిష్కారం దిశగా కృషి చేసి ప్రజాభిమానాన్ని మరింతగా చూరగొనాలని ఆయన సూచించారు. ఈ క్రమంలో అందరినీ కలుపుకు పోవాలన్నారు. ప్రతి కార్యక్రమంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. తమ తమ డివిజన్లలో చేపట్టాల్సిన పనులపై కార్పొరేటర్లు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని కోరారు. గుంటూరు నగరంలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఈఈ సుందరరామిరెడ్డి, డీఈ రఫీక్, ఏఈలు రాంబాబు, సునీల్, సురేంద్ర, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధనల్లో పురోగతి పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ అధికారులను ఆరా తీశారు, ఆయా కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సిడి ఫైల్స్ లో సక్రమంగా పొందుపరచుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా యుఐ కేసులను తగ్గించుకోవాలని, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు మరియు పొక్సో కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, తగిన సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్ష పడే విధంగా చేయాలని చెప్పారు. చీటింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాత నేరస్తులు, రౌడీ షీటర్లు మరియు అనుమానాస్పద వ్యక్తుల కొత్తగా కదలికలపై నిరంతరం నిఘా పెట్టి, శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా, ఫ్యాక్షన్ గొడవలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాల కట్టడికి నిఘావ్యవస్థనుబలోపేతం చేసుకోవాలని, సైబర్ నేరాలు, దిశ యాప్ వినియోగం, మహిళల చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని, కమ్యూనిటీ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ రవి శంకర్ రెడ్డి తోపాటు జిల్లా అదనపు ఎస్పీలు జి . బిందుమాధవ్ (అడ్మిన్),రామచంద్రరాజు, (ఏఆర్)లు,నరసరావుపేట,సత్తెనపల్లి,గురజాల డిఎస్పీలు విజయ భాస్కరరావు ,విజయభాస్కర రెడ్డి ,జయరాం ప్రసాద్ ,దిశా డిఎస్పీ రవిచంద్ర,,ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ ,సీఐలు,ఆరైలు,ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం హౌసింగ్ డే

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు జిల్లా స్థాయి నుంచి మండల, గ్రామీణ స్థాయి వరకు ఉన్న అధికారులు, ఉద్యోగులతో నిరంతరం సమీక్షించటం జరుగుతుందని, లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలు పరిశీలించటంతో పాటు, ప్రతి బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. నవంబరు చివరి నాటికి జిల్లాలో మంజూరు చేసిన ఇళ్ళను నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని, బేస్మెంట్, రూఫ్ లెవల్, రూఫ్ కాస్ట్ పూర్తి అయిన ఇళ్ళను డిసెంబరు 21 నాటికి పూర్తి చేయాలని, బిలో బేస్మెంట్ లెవల్ లో ఉన్న ఇళ్ళలో 10 శాతం ప్రతి వారం స్టేజ్ కన్వర్షన్ చేయాలని, డిసెంబరు 21 వ తేదీ నాటికి ప్రతి మండలం లో ఒక లే అవుట్ లోని నూరుశాతం ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని స్పెషల్ సీఎస్ అజయ్ జైన్కు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వటంతో పాటు, ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షలు మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేశారన్నారు. వీటిలో మొదటి విడతలో దాదాపు 21 లక్షల ఇళ్ళ నిర్మాణాలను కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దేశం మొత్తంలోని 26 రాష్ట్రాల్లో దాదాపు ఒక కోటి పది లక్షల ఇళ్ళను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే మన రాష్ట్రంలోనే 21 లక్షల ఇళ్ళను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇంటి స్థలాల కోసం, ఇంటి నిర్మాణాలకు అనుగుణంగా లే అవుట్లలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు, ఇంటి నిర్మాణాలకు దాదాపు రూ.లక్ష కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 1.80 లక్షల నగదు, ఉచితంగా ఇసుక తో పాటు రాయితీ పై సిమెంట్, ఇనుము, ఇంటికి అవసరమైన 14 రకాల పరికరాలు, డ్వాక్రా సంఘాల్లోని లబ్ధిదారులకు రూ. 35,000 బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకి రుణం అందిస్తుందన్నారు. జిల్లాలో ప్రతి శనివారం హౌసింగ్ డే గా పాటిస్తూ మండల పరిధిలో ఎంపీడీవో నాయకత్వంలో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ నాయకత్వంలో అధికారులందరూ ప్రతి వారం ఒక సచివాలయం కు వెళ్ళి అక్కడ గృహ నిర్మాణాల పురోగతి పై సమీక్షించాలనీ, సంబంధిత లే అవుట్ కి వెళ్ళి క్షేత్ర స్థాయిలో ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి ఏమైన ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాల పూర్తికి మార్చి 2024 వరకు గడువు విధించినందున ప్రస్తుతం ఇళ్ళ నిర్మాణాలకు వాతావరణం అనుకూలంగా ఉన్నందున జూన్ 2023 నాటికి నూరు శాతం ఇళ్ళు వెంటనే పూర్తి చేసేలా లే అవుట్ వారీగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. నవరత్నాలు ప్రభుత్వ సలహాదారులు శామ్యూల్ మాట్లాడుతూ పేదలందరికీ పక్కా ఇళ్ళు నిర్మించాలనీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గృహనిర్మాణాల శాఖ ఆధ్వర్యంలో ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పది అడుగులు వేసి ప్రతి ఒక్క పేదవానికి సొంత ఇంటి కల నేరవేర్చేందుకు ఇంటి స్థలం అందించి ఇళ్ళు నిర్మించి ఇస్తున్నారన్నారు. అనంతరం రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ లే అవుట్ ల వారీ ఇళ్ళ నిర్మాణాల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వి.ఎస్.సాయినాథ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, ఆర్డీవో ప్రభాకర రెడ్డి, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డీఆర్డీఏ పీడీ హరిహరనాద్, మెప్మా పీడీ వెంకట నారాయణ, ఎంటీఎంసీ కమిషనరు శారదా, లీడ్ బ్యాంకు మేనేజరు ఈదర రాంబాబు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయితీ రాజ్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ ప్రొఫెసర్ పీబీ కవికిషోర్

**ప్యానెల్ సహాయంతో విటమిన్-కే డయాగ్నసిస్**




గుంటూరు, మేజర్ న్యూస్: మానవాళిలోని విటమిన్-కే లోపానికి కారణమైన జన్యువులను మొట్టమొదట సారిగా కనుగొన్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ ప్రొఫెసర్ పీబీ కవికిషోర్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థి షాలిని రాజగోపాల్, కేరళలోని కొల్లాం అమృత విశ్వ విద్యాపీఠం అధ్యాపకుడు డాక్టర్ ప్రశాంత్ సురవారులు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో డీఎస్టీ-సెర్బ్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించిన పరిశోధనలో విటమిన్-కే లోపానికి కారణమైన జన్యువులను కనుగొన్నారు. ఇప్పటివరకు విటమిన్-కే లోపానికి కారణమైన జన్యువులను ఎవరూ గుర్తించలేదని, వివిధ యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో మొట్టమొదటసారిగా కనుగొన్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ ప్రొఫెసర్ పీబీ కవికిషోర్ మాట్లాడుతూ "డిసెక్టింగ్ విటమిన్-కే పాత్‌వేస్ ఇన్ హ్యూమన్ యూజింగ్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ అనాలిసిస్" అనే అంశంపై పరిశోధన చేశామన్నారు. విటమిన్-కే లోపానికి కారణమైన జన్యువులను గుర్తించడానికి గడిచిన 2 సంవత్సరాలలో దాదాపు 5 రాష్ట్రాల నుంచి సేకరించిన సాంపిల్స్‌ను పరిశీలించామన్నారు. విటమిన్-కే లోపానికి కారణమైన జన్యువులను డయాగ్నసిస్ చేసే ప్యానెల్‌ను ఇండస్ట్రీల సహాయంతో తయారుచేస్తున్నామన్నారు. ఈ ప్యానెల్‌ను ప్రజలకు వీలైనంత త్వరలో అతి తక్కువ ఖర్చుతో అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్యానెల్ అందుబాటులోకి వచ్చినట్లైతే విటమిన్-కే లోపం కలిగిన ప్రజలను సులభంగా గుర్తించవచ్చునని తెలియజేసారు. విటమిన్-కే లోపం వలన అల్జీమర్స్, మతిమరుపు, మూత్ర విసర్జన, రక్తం గడ్డకట్టకపోవడం వంటి జబ్బులతో పాటు అనేక రకాలైన వ్యాధులు వస్తాయన్నారు. విటమిన్-కే లోపం రాకుండా ఉండాలంటే ఆకుకూరలు, పాలకూర, మెంతికూర, చుక్కకూర, తోటకూర, మునగాకు, బచ్చలాకు, క్యాబేజీ, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పరిశోధన విద్యార్థి షాలిని రాజగోపాల్ పాల్గొన్నారు.

# రామరాజు లక్ష్మీశ్రీనివాస్‌కు "వీణా రాగచంద్రిక" పురస్కారం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక సిద్ధార్థనగర్‌లోని ప్రముఖ వైణిక విద్వాంసురాలు రామరాజు లక్ష్మీశ్రీనివాస్ హైదరాబాద్‌లో "వీణా రాగచంద్రిక" పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం ఆమె నివాసంలో సంగీత ప్రియుల సందడి నెలకొంది. శాస్త్రీయ సంగీతంతో పాటు, సినీ గీతాలను లక్ష్మీశ్రీనివాస్ వీణపై అలవోకగా పలికించి దేశ విదేశాల్లో ప్రశంసలు పొందిన ఆమెను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సారిపల్లి కొండలరావు ఫౌండేషన్, యువ కళావాహిని సంయుక్త నిర్వహణలో ప్రముఖ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు చేతులమీదుగా "వీణా రాగచంద్రిక" పురస్కారాన్ని అందుకున్నట్లు లక్ష్మీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గుడిబండి వెంకటరెడ్డి, రచయిత డాక్టర్ కేవీ కృష్ణకుమారి, డాక్టర్ మొహమ్మద్ రఫీ, ఒలంక లక్ష్మీన్నారాయణ తదితరులు ఆమెను అభినందించారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్**



గుంటూరు, మేజర్ న్యూస్: వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వలన ప్రజలు విసిగిపోయారు. ప్రభుత్వం వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని వారికి అండగా ఉండటానికే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జగన్ రెడ్డి పాలనలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం విధివిధానాలపై అవగాహన కల్పించారు. సదస్సులో గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరైనారు. తాడికొండ, పొన్నూరు, మంగళగిరి నియోజక వర్గాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, ఎన్నికల విధానాలమీద అవగాహన ఉన్న ముఖ్య నాయకులు హాజరై మాట్లాడారు. అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని వర్గాల వారిని మోసం చేసాడు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ విధానాలతో విసిగిపోయారు. ప్రభుత్వం వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకు నేందుకే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం టీడీపీ 45 రోజులు నిర్వహిస్తుందని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు, కంచర్ల శివరామయ్య, నార్నె శ్రీనివాస్, బండ్లమూడి బాబురావు, మల్లవరపు వెంకటరావు, నూతలపాటి రామారావు, షేక్ అబ్దుల్ గని క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న భారతీదేవి వీణ నాదార్చన



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బ్రాడీపేటలోని శ్రీ శారదానికేతన్ శతాబ్ది మహోత్సవాల సందర్భంగా బుధవారం పూర్వ విద్యార్థిని సంఘం నిర్వహణలో కార్యక్రమాలు ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాన్ని ప్రముఖ సినీ దర్శకులు,సంస్థ సలహాదారు తమ్మారెడ్డి భరద్వాజ్ జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. శ్రీ శారదా నికేతన్ శరత్ జ్యోత్స్న, తిరుప్పావై అమృత వర్షిణి బిరుదాంకితురాలు డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పూర్వ విద్యార్థులు పాల్గొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ భారతీ సంగీత నిలయం వ్యవస్థాపకులు, వైణిక విద్వన్మణి, వీణ రాగ ప్రపూర్ణ పురస్కార గ్రహీత ఏ.భారతీదేవి వీణా నాదార్చన విద్యార్థులను, అహూతులను అలరించింది. కర్నాటక సంగీతంలో వీణపై పలికించిన గమకాలు, అలనాటి సినీ గీతాలను హృద్యంగా పలికించి విద్యార్థులలో నూతనుత్తేజాన్ని కలిగించారు. వీరికి మృదంగంపై జగన్మోహిని చక్కటి వాయిద్య సహకారాన్ని అందించి వీణా నాదార్చనను రక్తికట్టించారు.

# శ్రీలతకు న్యాయం జరిగే వరకు టిడిపి పోరాడుతుంది

**-రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు**



గుంటూరు, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, వేధింపులు నిత్యకృత్యమైపోయాయని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో శ్రీలత అనే దళిత మహిళ మీద దాదాపు 10 సంవత్సరాల నుండి వైసిపి నాయకుడు సాంబయ్య లైంగిక దాడికి పాల్పడుతున్నాడని ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సాంబయ్య ఆమెను శారీరకంగా వేధించడమే కాకుండా, అతని కుటుంబ సభ్యులు గుంటూరులో నడుపుతున్న బ్యూటీపార్లర్‌లో ఆమెతో వ్యభిచారం చేపిస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడని ఆరోపించారు. ఈ సాంబయ్య మంత్రి విడదల రజనీకి ముఖ్య అనుచరుడుగా ఉన్నారన్నారు. సాంబయ్య వేధింపులు తట్టుకోలేక అతనినుండి తప్పించుకుని పట్టాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మంత్రి విడదల రజిని సూచనల మేరకు ఎఫ్.ఐ.ఆర్‌లో సరైన సెక్షన్లు నమోదు చేయలేదని ఆరోపించారు. శ్రీలతకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నిందితులను శిక్షించి ఆమెకి న్యాయం జరిగే వరకు టీడీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి నాయకులు బత్తుల భాస్కర్, లింగంగుంట్ల ఆదాము, సొపాటి రత్నం, చెరుకుపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ.హైమారావును అభినందించిన బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్



గుంటూరు వెస్ట్ క్రైమ్, మేజర్ న్యూస్: అద్దంకి సర్కిల్ పరిధిలోని సంతమాగులూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016 సంవత్సరంలో జరిగిన సన్షేల్ హత్య కేసును గుంటూరు నగరంపాలెం సి.ఐ.హైమారావు కేసును చాలెంజ్‌గా తీసుకుని ముద్దాయికి జీవితఖైదు పడేలా చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ సి.ఐ.హైమారావును అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# దృష్టి,నేత్ర రుగ్మతలకు ఉచిత యోగా చికిత్సా శిబిరం

**-పులివర్తి కేశవ విశ్వకర్మ**



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: దృష్టి, నేత్ర సంబంధ రుగ్మతలకు ఈనెల 25వ తేదీ నుండి 4 రోజులపాటు శాస్త్రబద్ధమైన యోగ, థెరపీ, చికిత్స విధానాలతో పూర్తిస్థాయి ఉచిత శిక్షణ శిబిరం స్థానిక అరండల్‌పేట విశ్వబ్రాహ్మణ సమాజ ప్రాంగణంలో ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు నిర్వహిస్తున్నట్లు హఠ యోగి పులివర్తి కేశవ విశ్వకర్మ పేర్కొన్నారు. ఈనేపథ్యంలో బుధవారం స్థానిక ఆర్ అగ్రహారం, బండ్ల బజారు, "అహింస భారతీయ యోగ విశ్వవిద్యాలయం" ఆవరణలో కార్యక్రమ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యోగ సాధనతో పాటు ప్రత్యేక థెరపీల ద్వారా గత 36 సంవత్సరాల నుండి ఇప్పటివరకు 400 మందికి పైగా లబ్ది పొందారని చెప్పారు. కంటికి సంబంధించిన సమస్యలను ఏ మందులు వాడకుండా కన్ను, కన్ను నరములు, మెదడులోని కంటి కేంద్రములకు సంబంధించిన అన్ని సమస్యలకు 40 రోజుల శిబిరం ద్వారా నూరుశాతం ఫలితాలు పొందవచ్చన్నారు. వివరాలకు 83319 32920, 9963931916 నంబర్లలో సంప్రదించాలని కేశవ విశ్వకర్మ కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్ర మంలో డాక్టర్ కె. కొండయ్య, గురుప్రసాద్, సిహెచ్ ఏడుకొండలు, ఎం. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా కార్తీక మాస అమావాస్య హోమం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక సంగడిగుంట పొన్నూరు రోడ్ విద్యుత్ కార్యాలయం వద్దనున్న షిర్డి సాయిమందిర్‌లో బుధవారం బ్రహ్మశ్రీ రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి పర్యవేక్షణలో వేదోక్తంగా కార్తీక మాస అమావాస్య హోమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ లోకకళ్యాణం కాంక్షిస్తూ పవిత్ర కార్తీక మాసంలో అమావాస్య రోజున శ్రీ సువర్చలా సమేత పంచముఖ ఆంజనేయ స్వామి హోమం నిర్వహించామన్నారు. విశేషమైన ఈ హోమంలో పాల్గొన్న భక్తులకు సకల కార్య సిద్ధి, నరదృష్టి పీడ నివారణ, ఆర్థిక సమస్యలు తీరి ఆరోగ్యాభివృద్ధి చేకూరుతుందని తెలిపారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

**TENALI MUNICIPALITY**
**E-procurement Tender Notice**
EPTC NIT No.16/2022-2023/15th FC,GGMP Grant & General fund Online tenders are hereby invited from the contractors/contracting agencies for no.of Works 5 for the amount of Rupees in E.C.V Rs.80.70 Lakhs. The tender document is available for download for Dt:24-11-2022 (4.00pm) on wards and last date for bid submission is Dt:30-11-2022 (4.30pm) & 09-12-2022 (04.30pm) through Further details can be seen at 'e' procurement market Place i.e., "www.apeprocurement.gov.in".
COMMISSIONER
TENALI MUNICIPALITY

## సత్యసాయిబాబా 97వ జయంతి వేడుకలు



దుగ్గిరాల, మేజర్‌న్యూస్: స్థానిక షిరిడిసాయి శ్రీపత్తిసాయి మందిరంలో శ్రీసత్యసాయిబాబా 97వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. భజన కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు, భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కోనేరు మల్లిబాబు, ఆవుల ఉమామహేశ్వరరావు, టి.హనుమాన్ అలీ, వి.సుబ్బారావు నాగభూషణం, పద్మ, సువర్ణ, చంద్రం, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణ



దుగ్గిరాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెనుమూలిలో జగనన్న ఇళ్ల నిర్మాణం జరుపుకుంటున్న జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు, గ్రామ సర్పంచ్ కొరిటాల పద్మావతి సురేష్, ఉద్యోగులు బుధవారం పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని పెనుమూలిలో అత్యధికంగా జగనన్న కాలనీలో నిర్మాణాలు చేపట్టే విధంగా సర్పంచ్, అధికారుల బృందం చొరవతో పెనుమూలిలో అధిక భాగం ఇల్లు నిర్మాణంలో ఊపందుకుంటున్నాయి. మండల స్థాయిలో పెనుమూలిలో మాత్రమే ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కాగా మిగతా గ్రామాల్లో కాస్తంత నెమ్మదిగా ఉన్నట్లుగా తెలుస్తుంది. పెనుమూలిలో 154 మంది లబ్ధిదారులకు, వంద పై బడి లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయుచుండగా మరో 25 ఇళ్ల నిర్మాణాలు పిల్లర్స్ వరకు వచ్చాయి. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సర్పంచ్ కొరిటాల పద్మావతి సురేష్ ముందుండి నడిపించడంతో జగనన్న కాలనీగా రూపుదిద్దుకునేందుకు వడిడిగా అడుగులుపడుతున్నాయి. సర్పంచ్‌తో పాటు ఏఈపి నిర్మల, పెనుమూలి సొసైటీ అధ్యక్షులు కొరిటాల సురేష్, ఇంజనీర్ శివ కుమార్, పంచాయతీ సెక్రటరీ వెంకట్రావు లబ్ధిదారుల వైపు ఉంటూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందజేత



దుగ్గిరాల, మేజర్‌న్యూస్: అక్షయ పాత్రతో విద్యార్థులకు గోరుముద్దలో భాగంగా రుచికరమైన ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని ఎంఈఓ కే.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. నవంబర్ 21 నుండి విద్యార్థులకు మెనూలో మార్పు చేయడం జరిగిందని అన్నారు. దీనివల్ల విద్యార్థులలో హాజరు శాతాన్ని పెంచేందుకు పౌష్టిక ఆహార లోపం ఉండకూడదని రుచికరమైన ఆహారాన్ని అందజేయడం వల్ల విద్యార్థులు ఇష్టంగా తీసుకుంటారన్నారని కె.శ్రీనివాసరావు వివరించారు. సోమవారం నాడు విద్యార్థులకు అందించే మెనూలో ఉడికించిన గుడ్డు, హాట్ పొంగల్, కూరగాయల పలావు, చిక్కి, గుడ్డు కూర ఉంటుందన్నారు. మంగళవారం టమోటా లేక దొండకాయ పచ్చడి, పులిహోర, ఉడికించిన గుడ్డును, అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం బంగాళ దుంప కుర్మా, కూరగాయల అన్నం, చిక్కి, గుడ్డును అందజేస్తారన్నారు. గురువారం సాంబార్ అన్నం, గుడ్డు ఉంటుందని తెలిపారు. శుక్రవారం ఆకుకూర పప్పు అన్నం, గుడ్డు, చిక్కిని వడ్డించడం జరుగుతుందని ఎం.ఈ.ఓ. కే.శ్రీనివాసరావు చెప్పారు. శనివారం పప్పుచారు, ఆకుకూర అన్నం, తీపి పొంగలిని అందజేయడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు ఈ మెనూనూ అందించడంతో విద్యార్థులలో పౌష్టికాహార లోపం ఉండదని, ఆహారం రుచికరంగా ఉండడంతో పాటు ఇష్టంగా తిని, ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా విద్యలో ముందుంటారని మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాసరావు తెలిపారు.

# యదేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్న రహదారులు







## చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక విభాగాధికారులు – సొమ్ము చేసుకుంటున్న అధికార పార్టీ నాయకులు

తెనాలి, మేజర్‌న్యూస్: జిల్లాలోని స్పెషల్ గ్రేడ్ మున్సిపాల్టీలో రోడ్ల ఆక్రమణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేపట్టాల్సింది పోయి ఆక్రమణలు యదేచ్ఛగా జరుగుతున్నా పాలకులు, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆక్రమణల ద్వారా కొందరు చోటా, బడా రాజకీయ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని చెంచుపేట ప్రాంతం నిత్యం రద్దీ ఉండే ప్రాంతం. ఓవర్ బ్రిడ్జి వద్ద నుండి సుల్తానాబాద్ వరకు ఈ ఆక్రమణ పర్వం జోరుగా కొనసాగుతోంది. తెనాలి నుండి జిల్లా కేంద్రం గుంటూరు వెళ్లాలంటే ఈ మార్గం గుండా వెళ్లాల్సిందే. చెంచుపేట ప్రాంతంలో షాపులకు విపరీతమైన డిమాండ్, ఈ ప్రాంతంలో స్థలం ధర ఎక్కువగా ఉంది. పండ్ల వ్యాపారులు, కూరగాయాల దుకాణాలు, హొటళ్లు, టీ కొట్టులు, బడ్డీ కొట్టులు విచ్చలవిడిగా రోడ్డుపై ఏర్పాటు చేసారు. వ్యాపారస్తులకు ఈ మార్గంలోని రోడ్డు కాసులు కురిపిస్తున్నది. నిత్యం రద్దీగా ఉన్న ఈ మార్గంలో ఒవర్ బ్రిడ్జి వద్ద నుండి సుల్తానాబాద్ వరకు తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటున్నాయి. రోడ్డు ప్రమాదాలు కూడా ఈ మార్గంలో ఎక్కువగా జరుగుతున్నాయని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుల్తానాబాద్ వద్ద మరీ ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి. రోడ్ల ఆక్రమణలను తొలగించాల్సిన మున్సిపల్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం మచ్చుకైనా కనిపించడం లేదని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. రోడ్డుకిరువైపులా గ్రానైట్ పెద్దఎత్తున నిల్వ చేస్తున్నారు. ఆ మార్గంలో అధికారులు తిరుగుతున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూసిన దాఖాలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నా, వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నా పట్టించుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చోటా, బడా రాజకీయ నాయకుల అండదండలతోనే ఆక్రమణలు మరింత పెరుగుతున్నాయన్న వాదనలు ఉన్నాయి. కొందరైతే తమ పలుకుబడిని ఉపయోగించి రోడ్ల వెంబడి స్థలాలను అద్దెలకు ఇస్తూ సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం. గృహ నిర్వాహకులు, షాపు అద్దెదారులు ఆక్రమణలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెపుతున్నారు. నెలనెలా మామూళ్ల ద్వారా మున్సిపల్ అధికారులకు అదనపు ఆదాయం సమకూరుతుడడం వల్లనే వీటిని తొలగించలేదన్న విమర్శలు ఉన్నాయి.

ఇటీవల కాలంలో ఈ ఆక్రమణలు మరింత పెరిగాయి. రోడ్ల వెంబడి శాశ్వత దుకాణాలను ఏర్పాటు చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎస్ఎల్ సుబ్బారావును ఆక్రమణలపై వివరణ కోరగా ఇప్పటికే పలుమార్లు తొలగించాలని సూచించాము. తొలగించినప్పటికీ తిరిగి ఆక్రమిస్తున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

## బాలోత్సవం గోడపత్రికను ఆవిష్కరించిన కెఎల్‌యు

### వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ



తాడేపల్లి, మేజర్‌న్యూస్: మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం కమిటీ రూపొందించిన గోడపత్రికను కెఎల్ డీమ్డ్ టుబి యూనిర్శిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారధివర్మ బుధవారం విశ్వవిద్యాలయంలోని తన చాంబరు నందు ఆవిష్కరించారు. కె.ఎల్. విశ్వ విద్యాలయం ప్రొ. వి.సి. డాక్టర్ ఎన్.వెంకటరామ్ మాట్లాడుతూ వచ్చే నెల 13, 14 తేదీలలో జరిగే బాలోత్సవానికి కె.ఎల్.విశ్వవిద్యాలయం వేదిక కానుంది. మంగళగిరి, తాడేపల్లి పట్టణాల పరిధిలో ఉన్న రెండు వందల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సుమారు మూడు వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. ఈ సంధర్భంగా కె.ఎల్.డీమ్డ్ టు.బి.యూనిర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్.జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ సమాజ హితవే లక్ష్యంగా ప్రారంభమయిన ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం, వక్తృత్వం, క్విజ్, గీతాలాపన , వ్యాసరచన, కథా రచన, మ్యాప్, కవితా రచన, మట్టితో బొమ్మలు, తెలుగులో మాట్లాడడం, పద్యం, భావం, జానపద నృత్యం, దేశభక్తి గీతాలాపన, కోలాటం, క్విజ్, భరత నాట్యం, కూచిపూడి, విచిత్ర వేష ధారణ పోటీలు, వంటి సుమారు 20 పైగా అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. మంగళ, బుధవారాల్లో జరిగే బాలల పండుగ బాలోత్సవ్. పిల్లలలోని సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఒక వేదిక ఈ బాలోత్సవం అని స్పష్టం చేశారు. మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లోని వ్యాపార, సామాజిక, విద్యావంతులందరూ కలిసి పిల్లల కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. వీరి ఆలోచన ఫలితంగానే 2021, 2022 మార్చిలలో బాలోత్సవం అత్యంత వైభవంగా జరిగినట్లు కమిటి అధ్యక్షులు వి.వి.ప్రసాదు తెలిపారు. బాలోత్సవం కమిటి ప్రధాన కార్యదర్శి కె.శ్రీపతిరాయ్ మాట్లాడుతూ ఈ ఏడాది కె.ఎల్.విశ్వవిద్యాలయం 2 వేల మంది బాలబాలికలు పాల్గొనే వేదికగా మారనుందని అన్నారు. సీనియర్ జర్నలిస్టు గాదె సుబ్బారావు మాట్లాడుతూ 4వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థి, విద్యార్థినులు మాత్రమే పాల్గొంటారు. అనేక విషయాలలో బాలలో దాగివున్న బహుముఖ ప్రతిభను వెలికి తీయడమే కార్యక్రమ ముఖ్యఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో మాకినేని అమరావతి బాలోత్సవం అధ్యక్షులు పిన్నమనేని మురళీకృష్ణ, డీన్ విద్యార్థుల వ్యవహారాల ఇన్చార్జి హనుమంతరావు, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి, ప్రముఖ పిల్లల వైద్యులు సాయి ప్రసాదు, మాజి సైనికులు గోపాలం సాంబశివరావు, స్వేచ్ఛ సంస్థ సభ్యులు నిహారిక, ఆషా, వీరేంద్ర, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా నగర పర్యటన

గుంటూరు సిటీ, మేజర్‌న్యూస్: రాష్ట్ర పర్యాటక, యువజన, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గురు, శుక్రవారాలు రెండు రోజుల పాటు నిర్వహించనున్న జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలలో ఆమె పాల్గొననున్నారు. గురువారం ఉదయం ఆమె హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడ చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం పది గంటలకు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం విజయవాడలో బసచేస్తారు. శుక్రవారం విజయవాడ నుంచి గుంటూరు చేరుకుని పైకార్యక్రమంలో పాల్గొంటారు.

## ఉప ఖజానా కార్యాలయ సందర్శన

దుగ్గిరాల, మేజర్‌న్యూస్: దుగ్గిరాల రైలుపేటలోని ఉప ఖజానా కార్యాలయాన్ని బుధవారం జిల్లా ఖజానా అధికారి బి .రాజగోపాల్ సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా దుగ్గిరాల ఉప ఖజానా కార్యాలయమునకు రాగానే దుగ్గిరాల కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. తదుపరి కార్యాలయ ప్రాంగణంలో రాజగోపాల్ మొక్కలను నాటారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ క్రొత్త జిల్లాలో భాగంగా పల్నాడు, బాపట్ల జిల్లాలుగా ఏర్పడిందని, రెండు జిల్లాలలో డీటీవీ కేంద్రాలు ఏర్పడినాయని అన్నారు. గుంటూరు జిల్లాలో ఐదు ఉప ఖజానా కార్యాలయాలు ఉన్నాయన్నారు. తెనాలి ట్రెజరీ నుండి మూడు మండలాలు, రేపల్లె ట్రెజరీలో విలీనమైనయని రాజగోపాల్ తెలిపారు. గుంటూరు అర్బన్ పరిధిలో. 16 వేల మంది ఉద్యోగులు ఉన్నారని, మరో 20,.వేల మంది పింఛనుదారులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం నూతనంగా ఏపీ హెల్ప్ యాప్ ను ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఉద్యోగులు , పింఛను దారులు ,జీతభత్యాలను తెలుసుకొనవచ్చునని రాజగోపాల్ అన్నారు. వచ్చే నెల నుండి పింఛనుదారులు జీవిత ధ్రువపత్రాన్ని ట్రెజరీకి అందించాలని, రాలేని పింఛనుదారులు ఎవరైనా ఉంటే ట్రెజరీ సిబ్బందికి తెలియపరిస్తే, సిబ్బంది వెళ్లి తీసుకోవడం జరుగుతుందని రాజగోపాల్ అన్నారు. డి టి ఓ వెంట దుగ్గిరాల ఎస్. టి .ఓ. సి .హెచ్. మరియమ్మ, సీనియర్ అసిస్టెంట్, ఎస్ .రాము, బి.అప్పారావు, జి. బాలకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం

**– మాజీ మంత్రులు ఆలపాటి, నక్కా**

తెనాలి, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు దోపిడికి గురవుతున్నారని, విద్యుత్ ఛార్జీల పెంపుతో పెనుభారం ప్రజలపై మోపిందని మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నక్కా ఆనందబాబులు విమర్శించారు. స్థానిక చెంచుపేటలోని విద్యుత్ ఈఈ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు దక్కిందన్నారు. విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలను తీసుకువచ్చి లోటు విద్యుత్‌ను అధికమించి మిగులు విద్యుత్‌ను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టించారన్నారు. నేటి వైసిపి పాలనలో కరెంటు చార్జీలు అమాంతంగా పెంచి ప్రజలపై రూ. 2600 కోట్ల భారం మోపారని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అధిక బిల్లులపై ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లో చైతన్య తీసకు వచ్చి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నరలో మూడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. ఇందన సర్దుబాటు, సమాండ్ చార్జీలపేరుతో ప్రజలను దోపిడి చేస్తున్నదన్నారు. మధ్యతరగతి వర్గాలపై 60 శాతం భారం మోపిందన్నారు. ట్రూప్ ఆప్ శ్లాబ్ మార్పుతో రాయితీలో బాదుడు పెరిగిందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుండి కిలో వాటుకు రూ.10 బిల్లుతో కలిపి వసూలు చేస్తూ నిబంధన అమలులోకి తీసుకవచ్చిందన్నారు. కనీస విద్యుత్ డిమాండ్ చార్జీలతో మాయచేస్తున్నారన్నారు. కొత్త నిబంధన ప్రకారం వినియోగంతో సంబంధం లేకుండా ప్రతి నెలా విద్యుత్ బిల్లులో కలిపి డిస్కంలు వసూలు చేస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక మోపుతున్న భారాన్ని ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో గత టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిన సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పక్కన పెట్టి అధిక రేటును విద్యుత్



డిస్కంలకు కట్టబెడు తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాయితీలు కల్పించాల్సిన ప్రభుత్వం చార్జీలు పెంచుతూ ఉక్కు పాదం మోపడం దారుణమన్నారు. ఏ ఒక్క వర్గం ప్రజలు ప్రభుత్వ పాలనలో క్షేమంగా లేరన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ అందించాల్సింది పోయి మీటర్లు బిగించుకోవాలని ఒత్తిడి తీసకురావడం దుర్మా ర్గమన్నారు. ఫ్రీ పెయిడ్ మీటర్ల బిగించుకోవాలని రైతు లను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఈ విధా నాన్ని పక్కరాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడులు వ్యతి రేకించగా మన రాష్ట్రంలో మాత్రం అమలుకు ప్రయ త్నించడం సరికాదన్నారు విద్యుత్ కోతలు పెరిగి ప్రజలు అల్లాడుతున్నారన్నారు. తొలుత చెంచుపేటలోని రావి అమ్మయ్య చౌక్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి విద్యుత్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, తెనాలి, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్లు గొడవర్తి సుబ్బయ్య, వంగా సాంబిరెడ్డి, నాయకులు ఈదర వెంకటపూర్ణచంద్, జెట్టి రేణుక, ఖుద్దూస్, రావి సూర్యతేజ, కౌన్సిలర్లు దివి అనిత, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పలవురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**అధిక బిల్లు కట్టేదెలా..**

చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన వృద్ధ మహిళ తనకు గతంలో రూ.100 మాత్రమే కరెంట్ బిల్లు వచ్చేదని ఇప్పుడు రూ.350 బిల్లు వస్తున్నదని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తాను ఉదయం తొమ్మిది గంటలకు పనికి వెళ్లి తిరిగి రాత్రి తొమ్మిది గంటలకు ఇంటికి వస్తానని అయినా బిల్లు మాత్రం ఎక్కువగా వస్తున్నదని వాపోయారు. ఈ విషయాన్ని ఎపిసిపిడిసిఎల్ తెనాలి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఆయన ఎఈ కార్యాలయంలో తెలుసుకోవచ్చునని సూచించారు. విద్యుత్ చార్జీల శ్లాబులు ఎలా మోపుతున్నది టిడిపి నాయకులు తెలుసుకుని విస్మయం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ తయారీ యూనిట్స్ తనిఖీ



తెనాలి, మేజర్‌న్యూస్: మునిసిపల్ కమీషనర్ ఎం.జస్వంత్‌రావు ఆదేశాల మేరకు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధంలో భాగంగా బుధవారం సుల్తానాబాద్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ప్లాస్టిక్ తయారీ యూనిట్స్‌ను మునిసిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 75 మైక్రాన్స్‌లోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ఏమైనా తయారు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ యం. గోపాలరావు, హెల్త్ ఆఫీసర్ కెహెచ్ నిర్మల, శానిటరి ఇన్స్పెక్టర్లు ఏ.రామచంద్రరావు, జి.ప్రసాద్, మెప్మా సిఎంఎం వి.మాధవరావు పాల్గొన్నారు.

## బాల్యం నుండే సైన్స్‌పై ఆసక్తి ఉండాలి



దుగ్గిరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈమని జడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ బుధవారం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఎం.ఏడుకొండలు అధ్యక్షతన ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే. సైన్స్ ఎగ్జిబిషన్ ఉద్దేశం అని ఏడుకొండలు అన్నారు. సమావేశంలో సైన్స్ ఉపాధ్యాయుడు సురాగాని ప్రకాశరావు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుంటే, బాల శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చునని అన్నారు. దుగ్గిరాల మండల జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన పాఠశాల విద్యార్థులు, జి. శేషు కుమార్, దక్షాయని, పి.నిషిప్రియ, ఎస్.నిఖిల, ఎం. రోహిత్‌ను అభినందించారు. పాఠశాల విద్యార్థులు ఎగ్జిబిషన్ను తిలకించగా, ఎగ్జిబిషన్లో ఉత్తమ ఎగ్జిబిషన్ ను తయారు చేసిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు టి .శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరెడ్డి, డివిఎల్ ఫణి, ఎస్.బ్రహ్మేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాదియా ఆల్మాస్‌కు రోటరీ సాయం

మంగళగిరి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో యువజనోత్సవాల సందర్భంగా స్థానిక ఏషియన్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి, వెయిట్ లిఫ్టర్ సంధాని కుమార్తె సాదియా ఆల్మాస్‌కు బుధవారం ఆర్థిక సహకారం అందించారు. న్యూజిలాండ్‌లో జరగబోతున్న కామన్ వెల్త్ గేమ్స్‌కు ఎంపికైన సాదియాకు సాయం అడిగింది. మంగళగిరి రోటరీ క్లబ్ సౌజన్యంతో, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ మెంబర్ బిజిఆర్ గ్రానైట్స్ డైరెక్టర్ రొటీరియన్ కార్తీక్‌రెడ్డి రూ.3 లక్షలు మంగళగిరి క్లబ్‌తో పవర్ లిఫ్టర్ సాదియా ఆల్మాస్‌కు స్పాన్సర్ చేశారు. రోటరీ జిల్లా 3150 ట్రైనర్ రత్నప్రభాకర్ అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్‌బాబు కోశాధికారి గాజుల శ్రీనివాసరావు, క్లబ్ ట్రైనర్ అనిల్ చక్రవర్తి పాల్గొని కామన్వెల్త్ పోటీలలో పాల్గొనబోతున్న సాదియా ఆల్మాస్ విజేతగా నిలవాలని స్వర్ణ పథకం గెలిచి మంగళగిరికి, రాష్ట్రానికి, దేశానికి కీర్తిప్రతిష్టలు తేవాలని శుభాకాంక్షలు తెలిపారు. సాదియా ఆల్మాస్ రూ.3 లక్షలు స్పాన్సర్ చేసిన జిబిఆర్ మైన్స్ అండ్ గ్రానైట్స్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఏటా సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డ్ ప్రదానం

**– మా–ఏపి (24 విభాగాలు) యూనియన్**

తెనాలి, మేజర్‌న్యూస్: సినీరంగంలో విశిష్ట సేవలందించిన వ్యక్తికి సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డ్‌ను ప్రదానం చేయనున్నట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఎపి వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్‌రాజా ప్రకటించారు. తెనాలిలోని మా–ఏపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజా బ్యాలెట్ ద్వారా ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు ఎంపిక జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది అవార్డ్ అందించనున్నామని, ఎంపిక నిర్ణయం జ్యూరీ చేస్తుందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు తెల్ల కాగితంపై వారికి ఇష్టమైన సినీ నటుల పేర్లు మూడు పంపుకోవచ్చని అయన తెలిపారు. ముగ్గురి పేర్లతో తెలుగు రాష్ట్రాల ప్రజలు పూర్తిచేసిన బ్యాలెట్ పేపర్‌ను మా–ఏపి కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522 202, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పోస్ట్ ద్వారా పంపవలసినదిగా అయన కోరారు.



ప్రజాబ్యాలెట్‌లో ఆయా వ్యక్తుల పేరు, చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని దిలీప్ రాజా సూచించారు. మా కార్యాలయానికి వచ్చిన ప్రజాబ్యాలెట్‌లో ఎక్కువ ఓట్లు వచ్చిన ముగ్గురిలో ఒకరిని సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డ్‌కు జ్యూరీ ఎంపిక చేస్తుందని అయన చెప్పారు. మహేష్‌బాబుతో చర్చించిన అనంతరం ఎప్పుడు సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డ్ పురస్కార తేదీని తెలియజేస్తామన్నారు. విధి విధానాలపై జ్యూరీ ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి చేసిందని తెలిపారు.

## రోడ్డు విస్తరణలో బాధితులకు నష్టపరిహారం అందిస్తాం..

**నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు**

గుంటూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: డొంకరోడ్డు విస్తరణలో నష్టపోతున్న గృహాల వారికి నగర పాలక సంస్థ తగిన పరిహారం అందిస్తామని, ఎంతో మందికి ఉపయోగకరమైన రోడ్డు విస్తరణకు సహకరించాలని నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు తెలిపారు. బుధవారం డొంకరోడ్డు విస్తరణలో ప్రభావితమౌతున్న ఇళ్ళ నివాసులు మేయర్‌ని ఆయన ఛాంబర్‌లో కలిసి నష్టపరిహారం ఇప్పించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ వలన గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకు అనుసంధానమైన అరండల్‌పేట ఫ్లై ఓవర్ ట్రాఫిక్ జాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అమరావతి రోడ్డు నుండి డొంకరోడ్డు వైపు రోడ్డు విస్తరణ జరిగితే ట్రాఫిక్ సమస్యకు చాల వరకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఇంతటి కీలకమైన రోడ్డు విస్తరణ పనులు గతంలో కొంత మేర నిర్వహించి, సగంలో వదిలేశారని



పేర్కొన్నారు. ఈ రోడ్డు విస్తరణతో స్థానిక ప్రజలకు కొంత మేర ఇబ్బంది కలిగినప్పటికీ విస్తరణ అనంతరం మెరుగైన మౌలిక వసతులు అందుతాయని తెలిపారు. విస్తరణలో ప్రభావితమయ్యే భవనాలకు తగిన నష్టపరిహారం అందించేలా అధికారులను పరిశీలించమని ఆదేశించామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లెబోయిన శ్రీవల్లి, టౌన్ ప్లానింగ్ ఏసిపి అజయ్‌కుమార్, డొంకరోడ్డు ప్రజలు పాల్గొన్నారు.

## శైవక్షేత్రంలో శివస్వామి ప్రత్యేకపూజలు

### ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



తుళ్లూరు, మేజర్‌న్యూస్: కార్తీకమాసం చిఖరి రోజున తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో శివస్వామి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే శ్రీదేవికి సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శైవక్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు, మహిళలు ఆసక్తితో తిలకించారు. దేవాలయంలో కోటి లింగాలను దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వామి తీర్థ ప్రసాదాలను అందచేసి ఎమ్మెల్యే శ్రీదేవిని సన్మానించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు.

## ఎమ్మెల్యే కిలారి రోశయ్య ప్రత్యేకపూజలు

గుంటూరు కల్చరల్, మేజర్‌న్యూస్: స్థానిక మల్లారెడ్డి నగర్ శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఎంకేఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సద్దిలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య దంపతులు, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తొలుత కిలారి రోశయ్య దంపతులు స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి శరణుఘోష నడుమ అయ్యప్ప మాలాధారులకు సద్ది వితరణ చేశారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ ఛైర్మెన్ గుంటూరు వేమారెడ్డి, సీతారామిరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నరసరావుపేట

## కలెక్టర్ బంగ్లా పరిశీలన



నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా నరసరా వుపేటలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న కలెక్టర్ బంగ్లాను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాటి కలెక్టర్ పెద్ద చెరువు బైపాస్ రోడ్డులో ఉన్నా ప్రభుత్వ భవనంను నూతనంగా ఏర్పాటు అయిన పల్నాడు జిల్లా కలెక్టర్ బంగ్లా క్యాంప్ కార్యాలయానికి కేటాయించారు. మరమ్మతు పనులను రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలోచేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేశారు. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీర్ రాజా నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర, మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 నుంచి పదో తరగతి పరీక్షల ఫీజుల చెల్లింపు

నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్, రేసిడేన్షియల్ మరియు గుర్తింపు పొందిన ఆన్ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పదోతరగతి పరీక్షల ఫీజు చెల్లింపులకు ప్రభుత్వ పరీక్షల విభాగము సంచాలకులు ఎస్ ఎస్ సి -2023 కు నందు ఫీజు చెల్లింపు తేదీలను ప్రకటించారు. ఎటువంటి రుసుము లేకుండా ఈనెల 25 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు చెల్లించవచ్చు. రూ. 50లు అపరాధ రుచులతో డిసెంబర్ 11 నుంచి 20వ తేదీ వరకు చెల్లించవచ్చు. రూ. 200 లు అపరాధ రుసుముతో డిసెంబర్ 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చెల్లించవచ్చు. రూ.500లతో డిసెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు అపరాధ రుచుముతో చెల్లించవచ్చు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ పరీక్షల విభాగం తెలియచేసింది . మరియు అబ్యార్థుల పరీక్ష రుసుములు, దరఖాస్తులను ప్రధానోపాధ్యాయులు ఆన్లైన్లో సమర్పించాలని సూచించారు. కావున జిల్లా లోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు 10వ తరగతి విద్యార్థులు పరీక్ష ఫీజు ఆలస్యము కాకుండా పరీక్ష ఫీజులను మరియు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి మేకతోటి వెంకటప్పయ్య, ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష కుంకుమార్చిన వేడుకలు



నకరికల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని నరసింగపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులతొ ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఒంకార స్మరణతో ఆలయం పులకించింది. ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ పర్యవేక్షణలో విశేష అర్చనలు నిర్వహించారు. లక్షకుంకుమార్చన లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి విశ్వరూప దర్శనాన్ని భక్తులకు దర్శించుకున్నారు.

## స్వామివారిని దర్శించుకున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్



నకరికల్లు, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి బుధవారం నరసింగపాడు లోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు పవన్ కుమార్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటి చైర్మన్ రామచౌడారెడ్డి, కమీటీ సభ్యులు పాల్గొని స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## ధాన్యం సేకరణకు శిక్షణ తరగతులు



నరసరావుపేట, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రం ఇబ్బందికి, రైస్ మిల్లుల వద్ద నియమింపబడిన అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు బుధవారం స్థానిక భువన చంద్ర టౌన్ హాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ఈ సమావేశంలో కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడి 'ఏ' ధాన్యమునకు రూ.2060 లు సాధారణ రకంధాన్యానికి రూ. 2040 లు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా చెల్లింపబడునని తెలిపారు. ధాన్యం సేకరణకు కావలసిన, గోనె సంచులు, హమాలీలు, రవాణా సౌకర్యం అన్ని కొనుగోలు కేంద్ర సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయబడును అని తెలిపినారు. ఒకవేళ రైతు తన సొంత ఖర్చులతో గోనె సంచులు హమాలీలు రవాణా సౌకర్యము ఏర్పాటు చేసుకున్నచో వాటికి సంబంధించిన చార్జీలు ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్దతు ధరతో పాటు రైతు ఖాతాలో జమ చేయబడును అని తెలిపినారు.రైతు తమ ధాన్యమును ప్రభుత్వం వారిచే సూచింపబడిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉండేలాగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపినారు.డిసెంబర్ రెండో వారం నుండి ధాన్యం కోతలు ప్రారంభమవుతాయని ఇప్పటినుంచే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి. కనీస మద్దతు ధర్మ ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గోన సంచులు, హమాలీలు, రవాణా సౌకర్యము, కొనుగోలు కేంద్రాల ద్వారా ఏర్పాటు వంటి విషయాల పైన విస్తృత ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జీ వరలక్ష్మి పాల్గొని ధాన్యం నాణ్యత ప్రమాణాల పైన ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పౌరసరఫరాల జిల్లా అధికారి జి మోహన్ బాబు పాల్గొని ధాన్య విధానాలలో రైస్ మిల్లుల వద్ద ఉత్పన్నమయ్యే సమస్యలకు పరిష్కారించటానికి తగు సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో నాగ శ్రీనివాస్ ఓ బి.ఎస్ ప్రసాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అల్లూరయ్య లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్, మధు ఏ.ఎస్.ఓ అగ్రికల్చరల్, ఎస్.కే.ఆర్.జె. భాష ఏ.ఎస్. ఓ కూడా పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన అధికారులను అభినందించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా క్రైమ్ ప్రతినిధి: గుంటూరు జిల్లా ఆరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏపీపీగా పనిచేస్తూ మన రాష్టంలో నిర్వహించిన పరీక్షల్లో జూనియర్ సివిల్ జడ్జిగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన పరీక్షల్లో జిల్లా జడ్జిగా ఎంపికైన పల్నాడు జిల్లా దిశా డిఎస్పీ యు. రవిచంద్ర సతీమణి రాచపూడి.శ్రీదేవి ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించిన ఎస్పీ. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు అనే మాటకు నిదర్శనం శ్రీదేవి. వివాహమై పిల్లలున్నప్పటికీ పట్టుదలతో చదివి జిల్లా జడ్జి కావాలన్న తన కోరికను నెరవేర్చుకున్నారు. నేటి మహిళా లోకానికి శ్రీదేవి విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకం.శ్రీదేవి ని ప్రోత్సహించిన ఆమె భర్త డీఎస్పీ రవిచంద్ర కి అభినందనలు.ప్రతి ఒక్కరు తమ జీవిత భాగస్వాములను వివిధ రంగాల్లో రాణించడానికి వెన్నంటి ప్రోత్సహించాలని ఆకాంక్షిస్తున్నాను.శ్రీదేవి తమ జిల్లా జడ్జిగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉంది.జీవితంలో వారు మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పల్నాడు జిల్లా పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలుపుతున్నాను.లిపల్నాడు జిల్లాలో నేర దర్యాప్తు విభాగ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇంటలిజెన్స్ విభాగానికి బదిలీ అయిన డిఎస్పీ కమలాకర్ ని కూడా దుశ్శాలువ మరియు పుష్పగుచ్చాలతో ఘనంగా ఎస్పీ సన్మానించారు. డిఎస్పీ కమలాకర్ జిల్లాలో జరిగిన వివిధ ఆస్తి నేరాల దర్యాప్తులో ప్రతిభ కనపరచి సొత్తు రికవరీలో కృషి చేశారు.ఇంటెలిజెన్స్ విభాగంలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తారని,ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ పల్నాడు జిల్లా పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలియచేస్తున్నాను. తిరుపతిలో జరిగిన బ్రహ్మోత్సవాలు, అంతకు ముందు గుంటూరు జిల్లాలో జరిగిన వైస్సార్సీపీ ప్లీనరీ సమావేశాల్లో అత్యుత్తమంగా విధులు నిర్వర్తించిన సత్తెనపల్లి డీఎస్పీ విజయభాస్కర్ రెడ్డి ని,గురజాల డిఎస్పీ జయరాం ప్రసాద్ ని దిశా డిఎస్పీ యు. రవిచంద్ర ని అభినందించి, వారికి ప్రశంసాపత్రాలు అందజేసినారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వర్తించినప్పుడే విజయం సాధించగలమని,పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్), జి.బిందు మాధవ్ ఐపీఎస్, ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నిక్షయ యాప్ ను విజయవంతం చేయాలి : శివశంకర్



నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లాలో ప్రధాన మంత్రి ముక్తా భారత్ 'నిక్షయ యాప్' కార్యక్రమం ద్వారా టి.బి రోగులకు రిజిస్ట్రేషన్ విజయ వంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో టి.బి నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. దాతలు ఉదారంగా స్పందించి ఒక్క రోగికి నెలకు రూ.700 లు చొప్పున 6నెలల పాటు చెల్లించి రోగులను ఆదుకొని క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల మంది పైగా జిల్లా లో ఉన్నారని తెలిపారు. దాతల రిజిస్ట్రేషన్ విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ అర్థం అయ్యేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వివరించారు. ఈ నెల 26న భారీ స్థాయిలో జరిగే కార్రృమం నాటికి రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ మండలం, నియోజక వర్గం వారిగా క్షయ వ్యాధి రోగుల సంఖ్య ను ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వివరాలను తెలియ జేశారు. దాతలు పౌష్ఠికాహారం అందించే క్రమం లో పూర్తి స్థాయి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చిన ఫోన్ నంబరుకు, లేదా నేరుగా నిక్షయ యాప్ ద్వారా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్య క్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టరు శోభా రాణి, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారిణి డాక్టరు పద్మా వతి, పలువురు వైద్యులు, ప్రోగ్రామ్ మేనేజర్ రాజా రమేష్, ఆయా శాఖల అధికారులు, ఎన్. జి. ఓ సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు ప్రాంతానికి వన్నె తెచ్చిన నాయకురాలు నాగమ్మ



దాచేపల్లి మేజర్ న్యూస్ : పల్నాడు ప్రాంతాన్ని పరిపాలించిన నాయకురాలు నాగమ్మ కారంపూడి ఉత్స వాలు ప్రారంభ సందర్భంగా నగర పంచాయతీలోని మాచర్ల క్రాస్ రోడ్డు వద్ద నాయకురాలు నాగమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి పిడుగురాళ్ల జెడ్పిటిసి జంగా వెంకట కోటయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 900 సంవత్సరాల క్రితం ఆడవాళ్లు బయటికి రాని రోజుల్లో నాయకురాలు నాగమ్మ మొట్టమొదటిగా పల్నాడు ప్రాంతానికి తొలి మహిళా మంత్రిగా రాజ్యమేలారని, ఆమెను ఆదర్శంగా తీసుకొని ఇప్పటి ప్రభుత్వాలు ఆడవాళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు, ఆమె పల్నాడు ప్రాంతానికి వన్నె తెచ్చిందని ఎక్కడికి వెళ్ళినా పల్నాడు అంటే బ్రహ్మ నాయుడు నాయకురాలు నాగమ్మ వాళ్లే గుర్తుకు వస్తారని ఆ చరిత్ర మరుగున పడకుండా కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని అందుకే మా నాన్న ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బ్రహ్మనాయుడు కన్నమదాసు నాగమ్మ విగ్రహాలను ఆవిష్కరించారని, గామాలపాడులో నిర్మించిన శివాలయం త్వరలో పున ప్రతిష్ట చేస్తామని అప్పుడు పల్నాటి ఉత్సవాలు చాపకుడు సిద్ధాంతం కార్యక్రమాలను అక్కడే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్, భువనగిరి హనుమంతరావు, బెహరా శ్రీనివాసరావు, కనిగిరి విశ్వనాథం, మాశెట్టి బుజ్జి, మాశెట్టి పుల్లారావు, అంబటి శేషగిరిరావు, గద్దల వేదమణి, కొప్పుల శ్రీనివాసరావు, పరిమి బాబు, పల్లె వెంగళరెడ్డి, బత్తుల వెంకయ్య, సమరసింహారెడ్డి, చెట్టిపోగు రవికుమార్, నల్లబోతుల కేశవులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

న్యూస్, యాడ్స్, పేపరు కొరకు సంప్రదించండి - నరసరావుపేట ఆర్.సి ఇన్‌ఛార్జ్ కట్టెపోగు కిరణ్ కుమార్ సెల్: 97017 85267

# తుగ్లక్ పాలనలో మహిళలకు రక్షణ కరువు

గురజాల, మేజర్ న్యూస్ : మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా విభాగం నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సభకు వచ్చినటువంటి విద్యార్థినిల చున్నీలు లాగేసి ఒక తుగ్లక్ మాదిరిగా ప్రవర్తించాడని, అంతేకాకుండా ఒకవేళ ఈ సభకు జగన్మోహన్ రెడ్డి గారి భార్య భారతి రెడ్డి గారు నల్ల చున్నీ వేసుకొని వచ్చి ఉంటే అలాగే లాగే వాళ్ళ అని ప్రశ్నించారు..? ఆడవాళ్ళ చున్నీలు లాగుతుంటే మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ ఎక్కడ నిద్రపోతున్నారని విమర్శించారు. ముస్లిం మైనారిటీల ఓట్లతో గద్దెనెక్కి ఈ రోజు



అదే ముస్లిం మైనార్టీ మహిళలు ఎంతో పవిత్రంగా భావించే బుర్కాలు లాగేసి ముస్లిం మైనార్టీల మనో భావాలను దెబ్బతీసే విధంగా జగన్మోహన్ రెడ్డి తీరు ఉందని తప్పు పట్టారు. మహిళా సాధికారిక మహిళలకు చోటు అని చెప్పుకొని టూరిజం మంత్రి రోజ మహిళల పట్ల రాష్ట్రంలో జరిగే పరిణామాలు పక్కనపెట్టి తన విహారయాత్రలు ఎక్కువయ్యాయని ఎద్దేవా చేశారు. అలాగే నిన్న మహిళల పట్ల జరిగినటువంటి తీరుని మంత్రి విడుదల రజనీ స్పందించకపోవడాన్ని ఏమనాలని, అంతేకాకుండా రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు అత్యాచారాలు హత్యలు పక్కనపెట్టి తన మేకప్ పై దృష్టి ఎక్కువగా పెట్టారని తీవ్రస్థాయిలో విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లో అన్ని రంగాల్లోనూ మహిళలకు పెద్దపీట వేసిందని గుర్తు చేసుకున్నారు. ఈ పత్రికా సమావేశంలో గురజాల నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు నెల్లూరి శివ నాగేంద్రం,కత్తి సుజాత, రావి వెంకటరమణ, కత్తి జ్ఞానమ్మ, ఆర్ సులోచన,షేక్ షహనాభి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి మాటలను ఖండించిన పెంటాల బాలాజీ



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి జనసేన పార్టీని రౌడీ సేన అని అంటారా మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పైన జనసేన నాయకులు మీద కానీ జనసేన సైనికులు మీద గాని ఎన్ని కేసులు ఉన్నాయ్ చెబుతారా? ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినటువంటి మీ మీద 24 కేసులు ఉన్నాయి, ఈ క్యాబినెట్ లో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మీద గాని ఎంపీలు మీద గాని మినిస్టర్లు మీద గాని 339 కేసులు ఉన్నాయి. ఓపెన్ డిబేట్ కి జనసేన పార్టీ ఆహ్వానిస్తుంది. గూగుల్లో రౌడీ పొలిటిషి యన్ అని కొడితే వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరు వస్తుంది. ప్రపంచమే మిమ్మల్ని రౌడీ సియం అంటుంటే మీరేమో జనసేన పార్టీని రౌడీ పార్టీ అంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయం అంటారు. గతంలో ఏ ముఖ్యమంత్రి వాడని భాష మీరు మాట్లాడుతున్నారు. గత సీఎం అందరూ అభివృద్ధి ఏం చేశాం? లేదా ఏమి చేస్తాం? అని మాట్లాడితే మీరు మాత్రం బొచ్చు అంటారు, కాలుస్తా అంటారు, ఉరితీయాలి అంటారు, అదేమంటే కేసులు పెడతారు. ఇప్పటివరకు ఏ ఒక్క కేసు లేని పవన్ కళ్యాణ్ ప్రజల కోసం వారి తరఫున నిలబడి వారి కష్టాలను ప్రభుత్వానికి తెలియజేస్తున్నటువంటి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అవినీతిని జనసైనికులు ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నటువంటి జనసేన పార్టీని మీరు రౌడీ పార్టీ అంటారా? మహిళలు నల్ల వస్త్రాలు ధరించి మీ సభలకు వస్తే అవి తీసేసి లోపలికి పంపించడం ఎంతవరకు న్యాయం, మైనారిటీ సోదరీమణులు ఎంతో పవిత్రంగా ధరించే బురఖాలను కూడా మీరు తీపించి సభలోకి పంపించడం ఎంతవరకు సమంజసం. పవన్ కళ్యాణ్ కానీ,జనసేన నాయకులు గాని, జనసైనికులు గానీ, ప్రజలు గానీ మిమ్మల్ని అడుగుతుంది ఒకటే ఈ రాష్ట్రానికి మీరు చేసిన అభివృద్ధి ఏంటి? ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారు? ఒకే ఒక్క పరిశ్రమ చెప్పండి మీరు తీసుకొచ్చింది. నిన్నగాక మొన్న జాకీ అనే కంపెనీ రాప్తాడు లో స్థాపించి వేల మందికి ఉద్యోగాలు ఇస్తామంటే రాప్తాడు ఎమ్మెల్యే దోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 10% అడిగారని చెప్పేసి ఆ కంపెనీ తెలంగాణకు పారిపోయింది. పునాదు లే లేకుండా పేదలకు మీ ప్రభుత్వం కట్టిస్తున్నటువంటి పది శాతం కూడా పూర్తికాని పక్కా ఇల్లును, కేంద్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితమే 100% పూర్తి చేసినటువంటి టిడ్కో ఇళ్ల ను ప్రజలుకు జన సైనికులు చూపించడం జరిగింది. ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ, విమర్శలు చేస్తూ, భూ కబ్జాలు చేస్తూ మూడున్నర సంవత్సరాలు గడిపేశారు, మిగిలిన ఈ సంవత్సరంన్నరైన ప్రజలకు మేలు చేయాలని ప్రజల తరఫున కోరుతూ ప్రజాసేవకే అంకితమైన జనసేన పార్టీ కోరుతుంది.

# పన్నుల బాదుడు ప్రతి ఇంటి నుండి లక్ష దోచుకుంటున్న జగన్ : మాజీ ఎమ్మెల్యే జీ.వీ

వినుకొండ మేజర్ న్యూస్: వివిధ రకాల పన్నులు విధించి రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుండి లక్ష రూపాయలు జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుందని, ఇటువంటి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు తరిమికొట్టాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని రెడ్డినగర్ 31వ వార్డులో బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షతన బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించగా ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అనంతరం వార్డు ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దోచుకోవటం దాచుకోవటమే తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేదని దుయ్యబట్టారు. నిత్యవసరాల ధరలు పెరిగి పేదవాడి జీవనం కష్టతరం మారితే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆర్టీసీ, విద్యుత్తు చార్జీలతో పాటు చెత్త పన్ను, ఇంటి పన్ను తదితర పన్నుల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నాడని విమర్శించారు. కరెంటు బిల్లులు అధికమంటూ అమ్మ ఒడి లాంటి పథకాలు అర్హులకు తొలగించడం, పెన్షన్లలో కోతలు విధిస్తూ రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగిస్తున్నాడని అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యక్తిగత స్వార్థం కోసం పట్టణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నాడని అన్నారు. వినుకొండ కొండ చుట్టూ చౌకగా భూములు సొంతం చేసుకొని వాటి విలువలు పెంచుకునేందుకు ఘాట్ రోడ్డు, గిరి ప్రదర్శన రోడ్డు అంటూ మున్సిపాలిటీ నిధులను తరలించుకుంటూ వార్డుల్లో సమస్యలను గాలికి వదిలేసారన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని వినుకొండలో పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ అక్రమంగా వందల కోట్లు సొంతం చేసుకున్నాడని అన్నారు. పట్టణంలోని 5,000 మంది పేద ప్రజలకు తీరని అన్యాయం చేశాడని, ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికే అమ్మి కోట్లు కాజేసి హైవే పక్కన 100 ఎకరాలు ప్రజాధనంతో కొనుగోలు చేసి మోసం చేశాడని వివరించారు. పట్టణానికి ఏడు కిలోమీటర్ల దూరంలో అడవి జంతువులు సంచరించే చోట పేదలకు సెంటు భూమి ఇచ్చి ఆ సెంటుకు ప్రభుత్వం 6 లక్షలు ఇచ్చినట్టుగా లబ్ధిదారుని ఖాతాలో చేర్చి అతను కాచేసిన భూమికి కోట్లల్లో విలువను పెంచుకున్నాడని దుయ్యబట్టారు. ప్రతి పనికి "బి" టాక్స్ వసూలు చేస్తూ జలగల ఎమ్మెల్యే ప్రజల రక్తం పిలుస్తున్నాడని విమర్శించారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నటువంటి వ్యక్తులకు



ప్రజలు భవిష్యత్తులో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణం లోని 31 వార్డు లోని బోడపాటి రామారావు, బూత్ కన్వీనర్ నరసింహారావు, వాసిరెడ్డి హనుమంతరావు, వెంకట్రావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమిం ఖాన్, సౌదాగర్ జానీ భాష, పల్ల మీసాల దాసయ్య, పత్తి పూర్ణచంద్రరావు, ఆయిబ్ ఖాన్,అజీజ్,యూత్ జానీ తెలుగు యువత కాశి,గోల్డ్ కరీముల్ల, వంకాయలపాటి పేరయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, గంగినేని రాఘవ,గన్నమనేని వెంకయ్య, గోరంట్ల హనుమంతరావు, దాసరి కోటేశ్వరావు మీసాల మురళి,బత్తుల గోవిందరాజులు,పులి నాగరాజు, ముప్పూరి చౌడమ్మ మన్యం ఆదిలక్ష్మి ,బొట్లగుంట లక్ష్మి, నక్కా వీరా రెడీ, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పరమ శివునికి అన్నాభిషేకం



రెంటచింతల మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా పురాతన పుణ్యక్షేత్రం సత్రశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి దాతలు రూ. 15 లక్షలు.ఈవో గాదె రామిరెడ్డి విరాళం ఇచ్చినట్లు తెలిపారు. కార్తికమాసం ఆఖరి రోజైనా బుధవారం మల్లయ్య స్వామికి అన్నాభిషేకం చేపట్టారు. భక్తులు వేలాది మంది వేడుకలలో పాల్గొన్నారు పశర్లపాడుకు చెందిన గొట్టం బ్రహ్మారెడ్డి రూ. 35 వేల విలువ కల్గిన తలుపులు, పాలువాయి చెందిన పాశం లక్ష్మీ కోటిరెడ్డి రూ. 3వేల విలువకల్గిన ఇనుపగేటుకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేముల పిచ్చయ్య, మాజీ వైస్ చైర్మన్ బాపనపల్లి శ్రీనివాసరావు .దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్న వెంకటేశ్వరరెడ్డి శ్రీనివాసరెడ్డి, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధి ప్రత్తిపాటి పుల్లారావుతోనే సాధ్యం



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం- వైసీపీ ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజలు తెలుసుకోవాలి- ముస్లిం మైనార్టీల అభివృద్ధి ప్రత్తిపాటి తోనే సాధ్యం. చిలకలూరిపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నేతలు చిలకలూరిపేట పట్టణంలోని తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో, పట్టణ ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నేతలు మీడియా సమావేశంలో మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, చిలకలూరిపేట నియోజక వర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ బాష, చిలకలూరిపేట పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అల్లాభక్షు స్వాతి డిజిటల్, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లాముల్లా, షేక్ అజారుద్దీన్ ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖబరస్థాన్ కి రెండెకరాల స్థలం తన సొంత నిధులతో కొనివ్వడా నికి మూడున్నర సంవత్సరాలు పట్టింది. ఇక మిగిలిన మూడెకరాలు ఎప్పుడు కొనిస్తారో! ఆ దేవుడికే తెలియాలి..?2019 ఎన్నికలకు ముందు తాను అధికారంలోకి వస్తే రెండు ఎకరాలు సొంత నిధులతో ఖబరస్థాన్ కి స్థలం కొనిచ్చి మిగిలిన మూడు ఎకరాలు ప్రభుత్వ నిధులతో సాంక్షన్ చేయిస్తానని నాడు హామీ ఇచ్చారు. తీరా అధికార ంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయిన తర్వాత ఇప్పుడు తన సొంత నిధులతో స్థలాన్ని కొనిస్తున్నానంటూ సన్మానం చేయించుకున్నారు. సొంత నిధులతో కొనివ్వడానికే ఇంత సమయం తీసుకుంటే ప్రభుత్వ నిధులతో మిగిలిన మూడెకరా లు కొనివ్వడానికి మంత్రి విడదల రజనీ ఇంకా ఎంత సమయం తీసుకుంటారో చెప్పాలి. ఈ సంద ర్భంగా మంత్రికి చిలకలూరిపేటలో వైసీపీలోని ముస్లిం నాయకులు ఏర్పాటుచేసిన అభినందన సభలో మంత్రి అభినందన సభ కన్నా ప్రత్తిపాటి పుల్లారావు భజన సభగా ఆ సభ మారిపోవాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైసీపీలోని కొంతమంది ముస్లిమ్స్ నాయకులు మంత్రి సన్మానం చేస్తూ ఏర్పాటు చేసిన సభలో ప్రత్తిపాటి పుల్లారావు నామస్మరణతో మంత్రి భజన సభగా మార్చరు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్ భాష, నజీరున్నీసా బేగం, షేక్ కమాల్ బాష, షేక్ మస్తాన్ వలి, సుభాని, షేక్ మీరావలి, షేక్ అబ్దుల్ మజీద్, షేక్ జాకీర్, సయ్యద్ రఫీ, సయ్యద్ వలి, సయ్యద్ ఫిరోజ్, షేక్ సుభాని(మటన్), సయ్యద్ బాజీ బాష, షేక్ కరిముల్లా, షేక్ సాయి, షేక్ కాలేష, షేక్ ముజఫర్, షేక్ సత్తార్, షేక్ కరిముల్లా (టైసన్), షేక్ షఫీ, అన్నపురెడ్డి లక్ష్మి, షేక్ నాగూర్, షేక్ మౌలాలి, పఠాన్ వలి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏపీ జెన్కో ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: నాగార్జున సాగర్, విజయపురిసౌత్ లోని ఏపీ జెన్కో ఆధ్వర్యంలో భవ్యహెల్త్ సర్వీసెస్, మీనాక్షి కంటి ఆసుపత్రి వారు సంయుక్తంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బుధవారం స్థానిక జెన్కో క్వాటర్స్ వద్ద నిర్వహించారు.నేత్ర వైద్యులు ఉషా భవాని,వినయ్ ల ఆధ్వర్యంలో 170 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు.25 మందిని రిఫర్ చేశారు.ఈ సందర్భంగా జెన్కో ఈ ఈ వైఎస్అర్కే ప్రసాద్ మాట్లాడుతూ ఈ శిబిరంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం శుభ పరిణామం అన్నారు.గిరిజన ప్రాంతాలకు చెందిన ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి వేలకు వేలు వెచ్చించి కంటి పరీక్షలు చేసుకోవడం కష్టమవుతుందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు.జెన్కో డి ఈ జి.రాజారెడ్డి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని మన పెద్దలు కంటి ప్రాముఖ్యతను చెప్పారని అటువంటి నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవలన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం వైద్యులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ కె.రేవతి,భవ్య అడ్మినిస్ట్రేటర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# కండ్లకుంట లో ఆధార్ మొబైల్ క్యాంపు



నకరికల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని కండ్లకుంట గ్రామ సచివాలయంలో బుధవారం ఆధార్ మొబైల్ క్యాంపు నిర్వహించారు. నకరికల్లు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ శాంతి పాల్గొని ఆధార్ నమోదు సేవలు నిర్వహించారు.

## మునుగోడు హైస్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్



అమరావతి, మేజర్ న్యూస్: అమరావతి మండలం మునుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యాశాఖాధికారుల ఆదేశాలు మేరకు సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్విరాన్మెంట్ అండ్ క్లైమెట్ ఛేంజెస్,దిశ యాప్,ఆరోగ్యం పరిశుభ్రత వివిధ రకాల అంశాలపై విద్యార్థులు చేసిన మోడల్స్, డిజైనలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ ను తిలకించారు. అంతకు ముందు భారతీయ భౌతిక, జీవ, వృక్ష శాస్త్రవేత్త జగదీశ్ చంద్ర బోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, పేరేంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.కె.సలావుద్దీన్, సైన్స్ ఉపాధ్యాయులు బి.శైలజ్ కుమార్, టి.చంద్రయ్య, హెచ్. కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుకలు



అమరావతి, మేజర్ న్యూస్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పవిత్ర కృష్ణానది తీరాన అమరావతిలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి, సత్య సాయి కపోతేశ్వర ధ్యాన మందిరంలో బుధవారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 97వ జయంతి వేడుకలను వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి కాగడ హారతి, సామూహిక శ్రీ షిరిడి సాయిబాబా వారికి మహా స్నానం అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సత్యసాయి జన్మదిన సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చేకూరి జాజిబాబు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో పేదలకువస్త్ర దానం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారికి సంధ్య హారతి, శేష హారతి పూజ లు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మునుగోడు హైస్కూల్లో జగదీశ్ చంద్రబోస్ కు ఘన నివాళి



అమరావతి, మేజర్ న్యూస్: అమరావతి మండలం మును గోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలలో భారతీయ శాస్త్రవేత్త జగదీశ్ చంద్రబోస్ వర్ధంతిని బుధవారం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. మొక్కలకు కూడా ప్రాణం ఉందని, అవి కూడా స్పందిస్తాయని, మొక్కలు ఒకదానితో ఒకటి రసాయనాలు వెదజల్లడం ద్వారా మాట్లాడ తాయనీ నిరూపించిన వ్యక్తి జగదీశ్ చంద్రబోస్ అని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పరికరాలను ఉపయోగించ చదవే తెలియని కాలంలో ఆయనే పరికరాలను నిర్మించారని రేడియో అనేది ఉనికిలోకి రాని ఆ కాలంలోనే రేడియో తరంగాల ప్రయాణం గురించిన విషయాల మీద పరిశోధన చేశారని సైన్స్ ఉపాధ్యాయులు బి.శైలజ్ కుమార్, టి. చంద్రయ్య, హెచ్. కనకదుర్గ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.కె. సలావుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మతుకుమల్లి జడ్పి పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



శావల్యాపురం మేజర్ న్యూస్: మండలంలోని మతుకుమల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్.

## మాచర్ల ఏపీఎన్జీవో తాలూకా అధ్యక్షుడిగా నరసింహ బాబు



మాచర్ల, మేజర్ న్యూస్: మాచర్ల తాలూకా ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షుడిగా శ్రీ గిరిరాజు నరసింహ బాబును ఏకగ్రీవంగా ఏపీ ఎన్జీవో కార్యవర్గం ఎన్నుకుంది. ఇప్పటివరకు అధ్యక్షుడు గా ఉన్న పెరంబదూరి శ్రీనివాసులు సూరి మాచర్ల నుండి గుంటూరు బదిలీ అయిన నేపథ్యంలో నరసింహ బాబును మాచర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నరసింహ బాబు శ్రీ నిదానంపాటి అమ్మవారి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్నారు. మాచర్ల తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు మెట్టు రఘురామిరెడ్డి, ఖాసీం, రంగిశెట్టి శ్రీధర్, తాళ్లూరి నాగేశ్వరరావు, సుశీల, అలివేలు మంగమ్మ, రామలింగేశ్వరరావు, తారసింగ్, చిట్టిబాబు, చంద్ర లాల్ నాయక్,గుంటూరు సిటీ యూనిట్ అధ్యక్షులు ఎస్. పి. ఎస్. సూరి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఏపీ ఎన్జీవో సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ మీటింగ్



నాదెండ్ల మేజర్ న్యూస్ : నాదెండ్ల మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ వారి ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కు సంబంధించి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ గు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిడి సుధాకర్ హాజరవటం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ మాట్లాడుతూ ఎన్.ఎం.ఎం.ఎస్.యాప్ ద్వారా హాజరు మరియు ఫొటోస్ అప్లోడ్ మరియు ప్రతి గ్రామపంచాయతీలో వర్క్స్ ఓపెన్ చెయ్యాలి, మరియు అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు చనిపోయిన చోట తిరిగి కొత్త మొక్కలు నాటాలని ఆదేశించడం జరిగినది. అలాగే రిజిస్టర్ మెయింటెనెన్స్ కరెక్ట్ గా ఉండాలని, ప్లానింగ్ లో భాగంగా కొత్త వర్క్స్ గుర్తించి వాటిని ఎస్టిమేట్ జనరేట్ చేసి అప్రూవల్ తీసుకొనుట మరియు ఇన్ వ్యాలీడ్ అకౌంట్స్ మరియు రిజెక్టెడ్ అకౌంట్స్ క్లియర్ చేయటం అంతేకాకుండా ఒక గ్రూపుకు 40 మంది చొప్పున వారిని ఏర్పాటు చేసి వీరికి ఇద్దరు మేస్త్రీలు ఏర్పాటు చేయటం ఇలా ఏర్పాటు చేయటం ద్వారా సులభంగా పనులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు వచ్చే బుధవారం కల్లా వీటన్నిటిని సరిచూసుకొని టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పుష్పరాజ్ మరియు ముత్యాల రాజ్, కంప్యూటర్ ఆపరేటర్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగినది.

# మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చివరి రోజు గణపతి దేవస్థానం నందు హోమాలు

చిలకలూరిపేట మేజర్ న్యూస్ : చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని పుట్ట మట్టితో ప్రతిరోజు 365 శివలింగాలు తయారుచేసి కైలాసంలో పరివార సమేత అర్ధనారీశ్వర స్వామి వలే ప్రతిష్టింప చేసి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. చివరి రోజు బుధవారం జరిగిన మహా లింగార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు హనుమత శాస్త్రి కన్నా రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.కార్తీక మాసం చివరి రోజు హోమాలు నిర్వహించారు. అర్చకులు కన్నా ఈ కార్యక్రమాన్ని భక్తులతో చేయించారు.



# ఘనంగా అందరివాడు అజాత శత్రువు అర్తిమల్ల రమేష్ జన్మదిన వేడుకలు



పెద్దకూరపాడు మేజర్ న్యూస్: పెద్దకూరపాడు మండలంలోని గ్రామాలలో జిల్లా తెదేపా కార్యదర్శి మండల తెదేపా అధ్యక్షుడు అయినా అర్తిమల్ల రమేష్ జన్మదిన వేడుకలను మండల నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని పలు ఆలయాల్లో ఆయన అభిమానులు ఆయన పేరిట పూజా కార్యక్రమాలు నిర్వహించి కేకులను కట్ చేసి మిఠాయిలను పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పెదకూరపాడు లోని రమేష్ స్వగృహం నందు నిర్వహించిన వేడుకలలో వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసిన అభిమానులు కార్యకర్తలు నాయకులు బాణాసంచా పేలుళ్ల నడుమ భారీ కేకును కట్ చేసి, దుశ్శాలువాలను కప్పి ,పుష్ప గుచ్చాలు అందించి ,పూలదండలు వేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెదకూరపాడు లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల మధ్య కేకును కట్ చేసి వారికి పండ్లు మిఠాయిలను పంచిపెట్టారు. ఆ పాఠశాలతో ఆయనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆయన సన్మాన సభలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న చందంగా పెద్దల పట్ల గౌరవం, చిన్నలపట్ల ఆప్యాయత, తోటివారిపట్ల ప్రేమాధరాభిమానాల తో, క్రమశిక్షణ కలిగి స్వయంకృషితో అంచలంచెలుగా ఎదిగి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీ అభిమానిగా, కార్యకర్తగా, గ్రామ ప్రెసిడెంట్గా, సొసైటీ అధ్యక్షుడిగా, మండల తెదేపా అధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా నాయకుల దృష్టిలో పెద్దకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అంబాసిడర్ గా, యంగ్ అండ్ డేరింగ్ ,డాషింగ్, డైనమిక్ లీడర్ గా గుర్తింపు పొందిన అందరివాడు.. అజాతశత్రువు.. అర్తిమల్ల రమేష్ అని ప్రశంసించారు. జిల్లాలోనే అన్ని మండలాలకు దీటుగా పెదకూరపాడు లో పంచాయతీ విశ్రాంతి భవనాలు, ధ్యాన మందిరం, దేవాలయాలు, వాకింగ్ ట్రాక్ , గ్రామం మొత్తంసిమెంట్ రోడ్లు, పొలాలకు డొంక రోడ్లు, అన్ని మతాల వారికి స్మశాన వాటికలు, ఎన్టీఆర్ ఉద్యానవనం వంటి ఎన్నో నిర్మాణాలలో ముందుండి తన వంతు పాత్ర పోషించిన నిస్వార్థ సేవకుడు జన హృదయ నేత అర్తిమల్ల అని ఆయన సేవలు అనన్య సామాన్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా , నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇనిమెళ్ల లో గడపగడపకు మన ప్రభుత్వం

ఈపూరు మేజర్ న్యూస్: మండలంలోని ఇనుమెళ్ళ గ్రామ సచివాలయం పరిధిలో ఇనుమెళ్ళ గ్రామ%శీ%లో గడప-గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. మండల స్థాయి, సచివాలయం స్థాయి ఉద్యోగులను వెంటపెట్టుకొని ప్రతి గడపని సందర్శిస్తున్న సందర్భంగా ప్రతి కుటుంబ సభ్యుడు జగనన్న ప్రభుత్వంలో, మీ ఆధ్వర్యంలో మాకు అర్హత ఉన్నంత వరకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మా పేద కుటుంబాలకి ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తుందని గ్రామ ప్రజలు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి విన్నవించుకోవడం జరిగినది. గ్రామంలో జగనన్న నవరత్నాల పథకాలలో భాగంగా అర్హత ఉన్న పేద వాళ్లందరికీ ఇల్లు పథకం క్రింద ఇల్లు లేని పేదవాళ్ళకి సొంత ఇంటి కల మీవల్లనే సాధ్యం అవుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి గౌరవ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాకు ఓటు వేయని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలోనే చేశామని గెలిసిన వెంటనే అందరికి సమానంగా చూస్తున్నామని ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టు కులం చూడం, మతం ప్రాంతం చూడం అని చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ప్రజలందరూ ఎటువంటి విబేధాలు లేకుండా పథకాలను అందిస్తున్న విధానాన్ని చూసి ప్రజలందరికి ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు, గ్రామానికి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు సంక్షేమ పథకాల ద్వారా సుమారు 16 కోట్ల 6లక్షల 16వేల రూపాయలు, అదేవిధంగా గ్రామంలో అభివృద్ధి పనులకోసం 1 కోట్ల 96లక్షల నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఉన్న తన సొంత గ్రామంగా చెప్పుకునే మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గ్రామానికి తన హయాంలో ఏమి చేసారో చెప్పాలని సవాల్ చేశారు. గ్రామానికి కనీసం రోడ్ సౌకర్యం కూడా లేకుండా అనేక ఇబ్బందులు పడుతుంటే మా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఇనుమెళ్ళ నుండి ముప్పాళ్ళ, ఇనుమెళ్ళ నుండి చేజర్ల కి రోడ్ వేయడం జరిగిందని, నీ హయాంలో నువ్వు ఏమి చేశావో చెప్పే దమ్ము నీకుందా అని అన్నారు. నీ హయాంలో జె.డి శీలం నిధులు ఇచ్చిన గ్రామంలో కల్యాణమండపం పూర్తిచెయ్యలేని అసమర్ధుడు జీవి అని, జీవికి చేతకాదని ఒప్పుకుంటే మండపాన్ని మేము పూర్తి చేసి , గ్రామానికి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. విధంగా నీ సొంత గ్రామానికే ఏమి చెయ్యలేని నువ్వు ఈ నియోజకవర్గానికి ఏమి చేశావు అన్ని అడగటం కూడా వ్యర్థం అని అన్నారు. మా గ్రామం వెళ్ళి చూడు నేను రాజకీయాలలోకి రాకముందే నా గ్రామాన్ని అన్ని విధాలా నా సొంత నిధులతో అభివృద్ధి చేశామని, కనీసం నువ్వు నీ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో కూడా కనీసం ప్రభుత్వం నుండైనా నిధులను తీసుకొచ్చి కూడా అభివృద్ధి చెయ్యలేకపోయావని అన్నారు. గ్రామానికి ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది మా ప్రభుత్వం లోనే జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల బుచ్చయ్య, చౌదయ్య, మండల వైస్సార్సీపీ కన్వీనర్ దేవరాజు ,ఈపూరు సొసైటీ ప్రెసిడెంట్ బొల్లా బుజ్జి సీనియర్ నాయకులు వెంకట హనుమయ్య, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, మండల స్థాయి నాయకులు మండలంలో అన్ని పంచాయితీల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి సుందర్రామిరెడ్డి: వైవి సుబ్బారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గంలో పేదల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి సుందర్రామిరెడ్డి అని తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. పిన్నెల్లి సోదరుల ఆధ్వర్యంలో మాచర్ల పట్టణం పార్కు సెంటర్లో బుదవారం దివంగత పిన్నెల్లి సుందర్రామిరెడ్డి విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు ఎమ్మెల్సీ, లేల్ల అప్పిరెడ్డి, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం కొమ్మినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా అతిథులు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రింగ్ రోడ్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు వైసిపి నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్క్ సెంటర్లో ఏర్పాటు చేసిన సుందర్రామిరెడ్డి విగ్రహాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిన్నెల్లి సుందర్రామిరెడ్డి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. పిన్నెల్లి సుందర్ రామిరెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీలో తక్కువ సమయంలో చాలా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని, సుందర్రామిరెడ్డి బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని అన్నారు. సుందర్రామిరెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేస్తున్న కృషిని చూసి వైయస్ రాజశేఖర్ రెడ్డి సుందర్రామిరెడ్డిని ఎంతగానో ప్రోత్సహించే వారని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లోనె సుందర్రామిరెడ్డి నడిచేవారని అన్నారు. సుదర్రామిరెడ్డి వారసత్వంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైయస్సార్ కుటుంబం కోసం తన ఎమ్మెల్యే పదవిని సైతం రాజీనామా చేసిన వారిలో మొదట నిలబడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన చేస్తున్నారని అన్నారు. టిడిపిని చంద్రబాబుని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పిన్నెల్లి సుందర్రామిరెడ్డి గురించి తనకు తెలిసింది తక్కువేనని కానీ పిన్నెల్లి కుటుంబం మీద నియోజకవర్గ ప్రజలు చూపించే ఆప్యాయతలు ప్రేమలు చూస్తుంటే పిన్నెల్లి సుందర్రామిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంత కృషి చేశారో తెలుస్తుందని అన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారో తనకు తెలుసు అని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబం సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పిన పథకాలు చెప్పనివి కూడా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ఎంతో సుభిక్షంగా ఉన్నా తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇవేమీ కనపడట్లేదని అన్నారు. ఈ మధ్య తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడనే కార్యక్రమాన్ని పెట్టి తిరుగుతున్నారని, ప్రజలే వారిని బాదేటట్లు ఉన్నారని అన్నారు. రాబోవు రోజుల్లో టిడిపి డ్రామాలు ఎవరు నమ్మరని మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అన్నారు. ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పిన్నెల్లి కుటుంబాన్ని ఇంతగా ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలిస్తే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తాం

**-టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్**

మంగళగిరి మేజర్ న్యూస్: తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో బుదవారం సాయంత్రం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజలపై జగన్ ప్రభుత్వం వేసిన పన్నుల భారం గురించి వివరించారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఎన్నికల్లో గెలిస్తే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి ఆర్కే మోసం చేశారని ఇప్పుడు కనీసం మా ప్రాంతానికి రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన ప్రజలు. కరెంట్ బిల్లు ఎక్కువోచ్చింది అనే కారణం చూపి పెన్షన్లు కట్ చేస్తున్నారు అంటూ బాధను లోకేష్ ఎదుట వ్యక్తం చేశారు. నారా లోకేష్ మాట్లాడుతూ నిజం చెప్పులు వేసుకునే లోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వచ్చింది అన్నారు. నేను గెలిస్తే ఏడాదిలో ఇళ్ళ పట్టాలు ఇస్తా అంటే నమ్మలేదు. లోకేష్ గెలిస్తే ఇళ్లు కుల్చేస్తాడు అని ఆర్కే ప్రచారం చేస్తే నమ్మి మోసపోయారు. ఇళ్ళ పట్టాలు ఇస్తా అన్న ఆర్కే పత్తా లేడు. పైగా పేదల ఇళ్లు దారుణంగా కూల్చేసి రాక్షస ఆనందం పొందుతున్నారు. నేను ఓడిపోయినా 12 రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా అన్నారు. ఓడిపోయిన లోకేష్ ఇన్ని కార్యక్రమాలు



చేస్తుంటే ఇక గెలిస్తే ఎన్ని కార్యక్రమాలు అమలు చేస్తాడో ఆలోచించండి. నేను గెలిచిన ఏడాదిలో అటవీ భూముల్లో ఉంటున్న వారికి బట్టలు పెట్టి పట్టాలు ఇస్తా. త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరిస్తాను. అడ్డమైన కారణాలు చెప్పి సంక్షేమ కార్యక్రమాలు కట్ చెయ్యడం దారుణం అన్నారు. పేదవాడు ఫ్యాన్ కూడా వేసుకోకూడదు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్లు కట్ చెయ్యడం దుర్మార్గం అన్నారు. చెత్త పన్ను పేరుతో ప్రజల్ని వేధిస్తున్నారు. తండ్రికి రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాడిని జగన్ రెడ్డి అంటాం. శివకుమార్ పెట్టిన పార్టీని కబ్జా చేసిన వాడిని జగన్ రెడ్డి అంటాం సొంత చెల్లిని గెంటేసిన వాడిని జగన్ రెడ్డి అంటాం. తల్లిని గౌరవించని వాడిని జగన్ రెడ్డి అంటారు. బాబాయ్ పై గొడ్డలి వేటు వేసిన వాడిని జగన్ రెడ్డి అంటాం. లక్ష కోట్లు మింగి 16 నెలలు చిప్పకూడు తిన్న వాడిని రాక్షసుడు జగన్ రెడ్డి అంటాం. రాక్షసుడు జగన్ రెడ్డితో పాటు రాష్ట్రాన్ని దోచుకుంటున్న ఆ నలుగురు రెడ్లు, వీరికి మద్దతు పలుకుతున్న బ్లూ మీడియాను దండుపాల్యం బ్యాచ్ అంటాం. విజయసాయిరెడ్డి ఫోన్ ఎపిసోడ్ దొంగ ఇంట్లో దొంగ పడినట్టు ఉంది. విజయసాయిరెడ్డి ఇంట్లోనే దొంగలు పడితే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? ఢిల్లీ లిక్కర్ స్కామ్, బ్రెజిల్‌లో వ్యాపారం, విశాఖ రాసలీలలు ఫోన్‌లోనే ఉన్నాయి. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకూ సెల్‌ఫోన్ వెతికే పనిలో ఉన్నారు అని నారా లోకేష్ ఆరోపించారు.

# ఎనిమిది కోట్ల 90 లక్షలు జలజీవన్ మిషన్ నిధులు మంజూరు: ఎంపీపీ



మాచవరం, మేజర్ న్యూస్: మాచవరం మండలానికి జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు కులాయి ఏర్పాటుకు 8 కోట్ల 90 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జలజీవన్ మిషన్‌పై సర్పంచులకు కార్యదర్శులకు సాంకేతిక సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జె. శివ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే పిన్నెల్లిలో కోటి 63 లక్షలతో ఇంటింటి కులాయి కోసం పనులు అయ్యాయని ఆయన త్రాగునీరు ప్రారంభం అన్నారు. జలజీవన్ మిషన్‌పై అందరూ అవగాహన కొరకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందని ఆయన అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే సైదా ఎంపీడీవో వై రాజగోపాల్ ఈఓఆర్‌డిడి. వెంగళరావు ఆర్డబ్ల్యూసీఐఈఈ. సురేష్ గ్రామ సర్పంచులు కార్యదర్శులు సాంకేతిక సహా యకులు తదితరులు పాల్గొన్నారు.

# నడక బృందం సభ్యుల సేవలు విస్తరించాలి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: నడకబృందం ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా జరిగిన 30 రోజుల అన్నదాన కార్య క్రమం బుధవారం ముగింపు రామాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నడక బృందం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాని అన్నారు. కార్తీకమాసం మహత్యం, దాతృత్వం గొప్పతనాన్ని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవనాసి కొటేశ్వరరావు, పొలిశెట్టి పిచ్చయ్య, తిరుపతయ్య, మోర వెంకటరెడ్డి, వెంగళ రెడ్డి, పోలూరి నరసింహారావు, సత్యనారాయణ, రాంమూర్తి, కాసులు, రామారావు, కేశం శ్రీనివాసరావు, డాక్టర్ మోహన్‌రావు, కృష్ణమూర్తి, పులుసు రామచంద్రరెడ్డి, సుబ్రహ్మణ్యం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్ర బయలుదేరిన గోలి స్వాములు



రెంటచింతల, మేజర్ న్యూస్: శబరిమలై బయలుదేరిన గోలి సర్పంచ్ మున్న చంద్రశేఖర్ నాయుడు. గోలి అయ్యప్ప స్వాములు శివ స్వాములు నిత్యం కఠోర దీక్షతో అయ్యప్ప స్వామి శివ నామ స్మరణతో 41 ఒక రోజు దీక్ష చేసి దీక్ష ముగించుకొని ఈరోజు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమలై బయలుదేరిన గోలి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పురం శెట్టి గురవయ్య నాయుడు . సట్ట మల్లికార్జున నాయుడు. పురం శెట్టి సత్యనారాయణ నాయుడు. తదితరులు స్వాములు పాల్గొన్నారు.

# నకిలీ నెంబర్లతో తిరుగుతున్న ట్యాంకర్లపై కేసు నమోదు

గుంటూరు వెస్ట్ క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు రవాణా శాఖ బుధవారం నిర్వహించిన తనిఖీలలో ఒకే నెంబర్ ప్లేట్‌పై తిరుగుతున్న రెండు ట్యాంకర్లపై మోటార్ వాహన తనిఖీ అధికారి జే.అనిల్ కుమార్ కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు తప్పుడు నెంబర్లతో వాహనాలను నడపవద్దని, అటువంటి చర్యలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



# గృహ హింస కేసులో ముద్దాయికి 6 నెలల జైలు శిక్ష

గుంటూరు వెస్ట్ క్రైమ్, మేజర్ న్యూస్: గృహ హింస కేసులో ముద్దాయికి గుంటూరు5 అదనపు కోర్ట్ బుధవారం 6 నెలల జైలు శిక్షను విధించింది. పోలీసులు తెలిపిన వివరముల ప్రకారం గుంటూరు పట్టణంలోని అడవి తక్కెళ్ళపాడు గ్రామం, గుంటూరు రూరల్ మండలానికి చెందిన గుంటగాని మణికు, శివనాగరాజుకాలనీకి చెందిన గుంటగాని శామ్యూల్‌తో షుమారు 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇప్పటివరకు సంతానం కలగలేదు. దానిని అదునుగా చేసుకుని ముద్దాయి అయిన శామ్యూల్, భార్యను వేధింపులకు గురిచేయడంతో అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించింది. హెడ్‌కానిస్టేబుల్ బొడ్డు నాంచారయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు నివేదిక కోర్ట్‌లో ఫైల్ చేశారు. అరండల్ పేట కోర్ట్ కానిస్టేబుల్ యు.గోవిందరాజులు సాక్షులను ప్రవేశపెట్టడంతో మేజిస్ట్రేట్ వారు కేసు సాక్ష్యాధారాలు పరిశీలించి ముద్దాయిపై నేరం రుజువు అయినందున ముద్దాయి గుంటగాని శామ్యూల్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రూ. 5000ల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు.

# 15 నాటికి భూసేకరణ పూర్తి చేసి రైల్వేశాఖకు స్థలాన్ని అప్పగించేలా చర్యలు



గుంటూరు, మేజర్ న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే పలు ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర ప్రభుత్వ మానిటరింగ్ గ్రూప్ క్యాబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కలెక్టర్లతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో గుంటూరు జిల్లాలోని గుంటూరు-గుంతకల్లు రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు కోసం నుదురుపాడు గ్రామంలో భూసేకరణ, మంగళగిరి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)పై కలెక్టర్‌తో పాటు ఆర్అండ్‌బి, ఫారెస్ట్‌శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా మాట్లాడుతూ గుంటూరు-గుంతకల్లు రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు కోసం ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో 2.30 ఎకరాలు భూసేకరణ ప్రాజెక్ట్ పెండింగ్‌లో ఉందని, డిసెంబర్ 15 నాటికి భూసేకరణ పూర్తి చేసి రైల్వే శాఖకు ఆ స్థలాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది. అనంతరం మంగళగిరి ఎయిమ్స్‌లో అందిస్తున్న సేవలు గురించి, ఆస్పత్రి నిర్వహణ కొరకు కావలసిన నీటి వసతి సౌకర్యం కల్పించే పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళగిరి ప్రధాన రహదారి నుండి ఎయిమ్స్‌కు వెళ్ళే అప్రోచ్ రోడ్ నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, గుంటూరు, పల్నాడు జిల్లాల డిఆర్ఓలు కే. చంద్ర శేఖర రావు, వినాయకం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే సీఎం సింగిల్ పాయింట్ ఎజెండా: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**28, 29 డివిజన్‌లలో పలు ప్రగతి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**ప్రగతి పథంలో పశ్చిమ నియోజకవర్గం**

**-ఎమ్మెల్యే మద్దాళిగిరి**



గుంటూరు, మేజర్ న్యూస్: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి... ప్రగతిపథంలో పరుగులు తీయాలి... ప్రజలు సంక్షేమంగా జీవించాలి... అన్నదే సీఎం వైయస్ జగన్ సింగిల్ పాయింట్ అజెండా అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. దేశంలోనే అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా ఆయన పాలన కొనసాగుతోందని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 28, 29 డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి, స్థానిక కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్రీకారం చుట్టారు. 28వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ 4వ లైనులో సైడ్ డ్రెయిన్లు, 5వ లైన్‌లో సీసీ రోడ్డు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు వనజాక్షి, రాజవరపు శ్రీను, సీతారామిరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, సురసాని వెంకటరెడ్డి, లింగేశ్వరరావు, కోటయ్య, లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 29వ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ 3వ లైను, భవానీపురం జీరో లైనులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శ్రీరామ్‌నగర్ 2వ లైనులోని 2వ అడ్డరోడ్డు, చైతన్యనగర్ జీరో లైనులో నిర్మాణం పూర్తి చేసుకున్న కల్వర్టు, సైడ్ డ్రెయిన్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు రామిరెడ్డి, సాధు రమేష్, ఖాన్, వెంకటేశ్వర్లు, బాబు, జూట్‌మిల్ రెడ్డి, వెంకట్రావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో గుంటూరు నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. దశలవారీగా అభివృద్ధి చేసి గుంటూరు దశదిశ మార్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో అన్ని డివిజన్లలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే మద్దాళిగిరి మాట్లాడుతూ టీడీపీ హయాంలో అభివృద్ధి అటకెక్కిందని ఆరోపించారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సక్సెస్ ఫుల్‌గా అమలు జరుగుతున్నట్లు చెప్పారు. అన్ని డివిజన్లలో యుద్ధప్రాతిపదికన జరిగిన, జరుగుతున్న పనులే అందుకు ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ప్రగతి పనులతో పశ్చిమ నియోజకవర్గం పూర్తిగా కళకళలాడుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు గులాం రసూల్, పరిశపోగు శ్రీనివాసరావు, కార్పొరేషన్ డీఈ రమేష్‌బాబు, ఏఈ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# నగరంపాలెం సిఐని సస్పెండ్ చేయాలి

**ఎమ్మార్పీఎస్ ఎంయస్‌పి గుంటూరు నగర శాఖ**



గుంటూరు, మేజర్ న్యూస్: ఈ నెల 11వ తేదీన అత్యాచార బాధిత యువతికి న్యాయం చేసి నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాన్ని ఇవ్వాలనే ప్రయత్నాన్ని అడ్డుకొని డియస్‌పి స్థాయి పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో మాదిగ నేతలపై దాడి, దౌర్జనానికి పాల్పడి నిందితులకు అండగా నిలుస్తున్న నగరంపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్‌పై కేసునమోదు చేసి, తక్షణమే సస్పెండ్ చేసి, ఆయనపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మార్పీఎస్ ఎంయస్‌పి నాయకులు మంద ప్రేమనందం మాదిగ, దావులూరి కుమార్ మాదిగ, గండి కోటి మాదిగలు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు విద్యానగర్‌లో అత్యాచారానికి గురైన యువతికి న్యాయం చేసి, నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గుంటూరు జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ శాఖల కార్యకర్తలు, నాయకుల పట్ల వీధి రౌడీలా ప్రవర్తించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిపై బూటు కాలుతో తన్నడం, లంజకోడుకుల్లారా అనే తిట్లు.. మా మాదిగ యువతిని రేప్ చేసిన నిందితులను అరెస్టు చేయాలిని మాట్లాడిన మాదిగ మహిళా రాష్ట్ర, జిల్లా నాయకురాళ్లతో మిమ్మల్ని కూడా రేప్ చేస్తాను అని అసభ్యకరమైన పదజాలంతో బూతులు తిట్టి, మహిళా నాయకురాళ్ల ఎదపై చేతులు వేసి త్రోయడం, కుల అహంకారంతో ఏలుపెట్టి చూపిస్తూ మీ అంతు చూస్తానని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసిన సిఐ హైమారావుని వెంటనే విధుల నుండి తొలగించాలని, అలాగే గతంలో కూడా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులని బహిరంగంగా బెదిరించడం అదే కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సమయంలో ఒక నాయకుడు కాలు విరిగగొట్టడాని గుర్తుచేసేరు. నగరంపాలెం సిఐకి సంబంధించిన వీడియోలు అన్ని ఎలక్ట్రానిక్, మీడియా వారికి పంపించడం జరిగింది. ఈ వీడియోలు మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రికి, రాష్ట్ర స్థాయి పోలీస్ ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి సిఐని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేసేరు.

# అభివృద్ధి సంక్షేమం రెండు నిరవధికంగా కొనసాగాలి: మద్దాళి



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాశన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు అద్వర్యంలో 45వ డివిజన్ కార్పొరేటర్ యక్కలూరి మారుతీ, కోటిలింగా రెడ్డి నేతృత్వంలో 137 సచివాలయంలో మొదటిరోజు స్థానిక కొరిటిపాడు వాకింగ్ ట్రాక్ మెయిన్ గేట్ పీరు తోట వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాశన సభ్యులు మద్దాళి గిరిధర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దాళి గిరిధర్‌రావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు నిరవధికంగా కొనసాగాలని అని ఏది ఆగడానికి లేదని అభివృద్ధి సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నారని అదేవిధంగా గత ప్రభుత్వాల పాలనలో అభివృద్ధి సంక్షేమలాను తుంగలోకి త్రొక్కి ప్రజలను మోసం చేసారన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. నగరాభివృద్ధిలో భాగంగా మున్సిపల్ పరిధిలోని డివిజన్ల అభివృద్ధి కొసం దశల వారీగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటి అనుబంధ కమిటీల ముఖ్యనాయకులు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## పల్నాడు వీరుల ఉత్సవాలకు

# మేయర్‌ను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ



గుంటూరు, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల వైస్సార్సీపీ నాయకులు గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి శివ నాగమనోహర్ నాయుడుని సంపత్ నగర్‌లోని వారి క్యాంపు కార్యాలయం నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల నవంబర్ 23 నుండి 27 వరకు కారంపూడి గ్రామం నందు జరగనున్న పల్నాటి వీరుల తిరునాళ్ల సందర్భంగా నిర్వ హించనున్న యడ్ల బల ప్రదర్శన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో మండల జడ్పీటీసీ ఎస్.కె.షఫీ, వైస్సార్సీపీ నాయకులు బొమ్మిన అల్లయ్య, మర్రి శేషయ్య, పల్లపాటి శాంసన్, పనిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ సాజన్, రాంబాబు, యేసోబు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

**-ఎమ్మెల్యే మస్తఫా, మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు**





గుంటూరు, మేజర్ న్యూస్: కార్తీకమాసం ముగింపు సందర్భంగా గుంటూరు నగరంలోని పాత గుంటూరు నందలి గల శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానం నందలి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని విశేష పూజలు నిర్వహించి గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తదుపరి భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అనే నినాదంతో యావన్మంది సేవకులు అన్నదానానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని వారు తెలిపారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి తమను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ముస్తఫా, మేయర్ కావటి శివనాగ మనోహరనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఇర్రి ధనలక్ష్మి సాయి, షేక్ మహమూద్, దేవస్థానం చైర్మన్ మాదాసు మాధవరావు, కార్యనిర్వహణ అధికారి సౌమ్య, దేవస్థానం డైరెక్టర్లు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, స్థానిక భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# బహుజనుల శక్తి ఆర్.ఎస్.పి



గుంటూరు సిటీ, మేజర్ న్యూస్: గుంటూరులో స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షులు, బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 55వ జన్మదిన సందర్భంగా గుంటూరులోని సంజీవియనగర్‌లో కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యులు గూడవల్లి గంగాధర్, దేవసౌత్ చంద్రనాయక్, సునీల్ కుమార్, నవ్య మాదిగ చర్మకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వేజెండ్ల సుబ్బారావు మాదిగ, ఎంఎస్పిఎస్ నాయకులు తంగిరాల ఇర్మియా మాదిగ, ఆలా కిరణ్, చిలువూరు విజయకుమార్, చింత పల్లి సంజీవ్, మల్లిక్‌తో నాయకులూ ఆర్ఎస్పీ అభిమానులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం



నకరికల్లు, మేజర్ న్యూస్: మండలంలోని నరసింగపాడు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామివారి తెప్పోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన హంస వాహనంపై స్వామివారి తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయం వెలుపల గల కోనేరు నందు తెప్పపై స్వామివారు విహరించారు. ఆలయ కమిటి సభ్యులు, పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. కోనేరు పరిసరమంతా భక్తులతో క్రిక్కిరిసింది.